


మంగళవారం 8 సెప్టెంబర్ 2026 పేజీలు : 8

## వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



రానున్న వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వినాయక ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి



జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీలతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్షను సోమవారం నిర్వహించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆందోళన రాస్తారోకోలు

### ఆదిలాబాద్ లో మాజీ మంత్రి

### జోగు రామన్న అరెస్ట్

అసెంబ్లీకీ శాంతి యుతంగా నిరసన తెలుపుతూ భయలు దేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు అనుసరించిన వ్యవహారాన్ని నిరసిస్తూ ఆదిలా బాద్ జిల్లాలో పెద్ద ఎత్తున నిరసనలు





### సరండి రహదారికి పచ్చని సోయగం

## చూపు తిప్పుకోనివ్వని ప్రకృతి అందం!

### చెట్ల నీడలో చల్లని ప్రయాణం.. పచ్చదనంతో కొత్త రూపం సంతరించుకుంటున్న సరండి

### అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తాం: సర్పంచ్ మొహార్లే బాపూజీ

ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ రహదారి ఇప్పుడు పచ్చని అందాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. రహదారికి ఇరువైపులా వరుసగా విస్తరించిన చెట్లు, వాటి కొమ్మలతో ఏర్పడిన పచ్చని తోరణాలు, మధ్యలో సాగే రహదారి చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గ్రామానికి వెళ్లే ప్రయాణికులకు ఈ పచ్చని వాతావరణం ఆహ్లాదాన్ని పంచుతోంది. ఒకప్పుడు సాధారణ గ్రామీణ రహదారిగా కనిపించిన ఈ మార్గం.. ప్రస్తుతం ఇరువైపులా చెట్లతో సహజసిద్ధమైన అందాన్ని

# ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా నుంచి 5 వేల మందికి తగ్గకుండా తరలిరావాలి

### టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి



**మంచిర్యాల, 7, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 10న గురువారం నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. చలో హైదరాబాద్ కార్యక్రమ విజయవంతానికి సంబంధించి సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లిలో టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం చలో హైదరాబాద్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా నుంచి 5 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ హైదరాబాద్ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టీజీఈజేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. మంచిర్యాల జిల్లాలోని ప్రతి ఉద్యోగి చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి అండగా నిలవాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో మంచిర్యాల జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, కార్యదర్శి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పంచాయతీ అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి గణపతి, జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి, కో-చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ అత్తె సుధాకర్, బొడ్డు శ్రావణ్, తంగళ్లపల్లి తిరుపతి, సత్యనారాయణ, ప్రభు తదితరులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు, జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి

### రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీలతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్షను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ ఎస్ఐఆర్-2026లో భాగంగా జిల్లాలో 1 లక్షా 70 వేల మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన నోటీసులు జనరేట్ చేసినట్లు తెలిపారు. ఇందులో 1 లక్షా 10 వేల నోటీసులను పంపిణీ చేయగా, మిగిలిన 60 వేల నోటీసులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. జిల్లాలో 3 ఈఆర్ఓలు, 18 ఎ.ఈ.ఆర్. ఓలు, అదనంగా కేటాయించిన మరో 18 ఎ.ఈ.ఆర్.ఓలు ఎస్ఐఆర్‌కు సంబంధించిన క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియపై పనిచేస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు అర్హత పొందేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఓటరు సంబంధిత పత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన 11 రకాల పత్రాల్లో సంబంధిత ఓటర్లు అర్హమైన పత్రాలను మాత్రమే సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నోటీసుల జారీ, సంబంధిత పత్రాల సమర్పణ తదితర అంశాలపై మరోసారి శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్, ఏఎస్‌డీ జాబితాలను సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లకు అందజేయాలని, నోటీసులు అందుకున్న ఓటర్లు సమర్పించాల్సిన పత్రాలపై బూత్ స్థాయి అధికారులు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌లతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓలు, అదనపు ఎ.ఈ.ఆర్.ఓలతో ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు నియమ నిబంధనలపై శిక్షణ నిర్వహించాలని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్, ఏఎస్‌డీ జాబితాలను సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం ప్రతిరోజూ కొంత సమయాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్లను నిబంధనల ప్రకారం త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణాను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నస్పూర్‌లోని 250, 251, 252, 253 పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి, సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందుకున్న సాదు రాజేందర్




**జన్నారం,సెప్టెంబర్7(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రానికి చెందిన సాధు రాజేందర్ ఇంపాక్ట్ క్లబ్ ట్రైన్ ది ట్రైనర్ వర్కుషాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందుకున్నారు.ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ రీజన్-19 నిర్మల్ అధ్యక్షులు లక్ష్మణ్ వాడేకర్ ఆధ్వర్యంలో ట్రైన్ ది ట్రైనర్ వర్కుషాప్ 2.0 - బ్యాచ్ 290 రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.జాతీయ స్థాయి ట్రైనర్స్, కోచెస్ మరియు స్పీకర్స్ గా ఉదయ భాస్కర్,ఐసీఐ జేవీపీ రవికుమార్, హెడ్ బోర్డు మెంబర్ శ్యామ్ రాథోడ్, కోచ్ రామచంద్రుడు,మమత తదితరులు పాల్గొని శిక్షణార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు.ఇంపాక్ట్ ట్రైనర్స్ కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో రాజేందర్ సాధు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సర్టిఫైడ్ ట్రైనర్ గా గుర్తింపు పొందడం తో పాటు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు ను కూడా అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు,మెంటర్స్, కోచెస్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రదర్శించిన ప్రతిభ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు శిక్షణ పట్ల చూపిన అంకితభావాన్ని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో తాను మరింత సమర్థవంతమైన ట్రైనర్ గా, స్పీకర్ గా ఎదిగి యువతకు మరియు సమాజానికి తన వంతు బాధ్యతలను నిర్వర్తించడమే తన ప్రధాన ఆశయమని తెలిపారు. యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు తన సేవలను అందిస్తానని పేర్కొన్నారు.సర్టిఫైడ్ ట్రైనర్ గా మరియు బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు గ్రహీతగా ఆయన సాధించిన ఈ ఘనత పట్ల పలువురు ప్రముఖులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడులు.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి జిల్లా క్రైమ్ రిపోర్టర్ మున్నా ఖాన్** బీఆర్ఎస్ శాసన సభ్యులపై పోలీసులతో దాడులు చేయించ డాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం వాంకిడి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యేలపై పోలీసులతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అజేయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ పెంటూ, సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ తుకారాం, మాజీ ఎంపీటీసీ ఖమన. ప్రవీణ్, యువజన అధ్యక్షుడు రాకేష్‌కుమార్, బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు రాజ్‌కుమార్, పార్టీ నాయకులు ఉయకే రాము, ఆశీతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీహెచ్‌పీ నూతన పిట్ కార్యదర్శిగా శనిగారపు రవి

**కార్మికుల సమస్యల పరిష్కారం, ఐఎన్‌టీయూసీ బలోపేతమే లక్ష్యం**



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ విభాగంలోని సీహెచ్‌పీకి నూతన పిట్ కార్యదర్శిగా కన్వేయర్ ఆపరే టర్ శనిగారపు రవి నియమితులయ్యారు. కార్మికులు, అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండటంతో పాటు సీహెచ్‌పీ విభాగంలోని సమస్యలపై పూర్తి అవగాహన కలిగి, వాటి పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్ ప్రతినిధిగా చురుకుగా పనిచేస్తున్న రవిని నూతన పిట్ కార్యదర్శిగా నియమించారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నియామక ఉత్తర్వులను యూనియన్ సభ్యుల సమక్షంలో అందజేసి శనిగారపు రవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, పిట్ కార్యదర్శి అంటే ఎల్లప్పుడూ కార్మికుల వెన్నంటి ఉండే నాయకు డని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత సూపర్‌వైజర్లు, అధికారులతో చర్చిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తీవ్రమైన సమస్యలను బ్రాంచ్ నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి, వారి సహాయ సహకారాల తో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యూనియ న్ కార్యాచరణ సభలు, సమావేశాలకు సహకరిస్తూ, కార్మికులను పెద్ద సంఖ్యలో యూనియన్ సభ్యులుగా చేర్పించాలని సూచించారు. సభ్యత్వ నమోదును పెంచడం ద్వారా ఐఎన్‌టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన పిట్ కార్యదర్శి శనిగారపు రవి మాట్లాడుతూ, సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాలను, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్, సీని యర్ కేంద్ర ఉపాధ్యక్షులు శ్రీ జెట్టి శంకర్రావు సూచనలను పాటిస్తూ యూనియన్ కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేస్తానన్నారు. తనపై యూనియన్ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మి కుల సమస్యల పరిష్కారంతో పాటు ఐఎన్‌టీయూసీ యూనియన్ బలోపేతానికి శాయశక్తులా, నిబద్ధతతో కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన సీహెచ్‌పీ పిట్ కార్యదర్శి శనిగారపు రవిని జెట్టి శంకర్రావుతో పాటు బ్రాంచ్, కేంద్ర నాయకులు అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

## 22వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజక వర్గం పరిధిలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేఖమ్మ గారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అభినందిస్తూ, వారికి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సురేఖమ్మ గారిని నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్తో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న అఖిలపక్ష జేఏసీ సమావేశం

**సమావేశానికి హాజరు కావాలని నాయకులకు ఆహ్వానం**



**తిర్యాణి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):** మండల అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న గురువారం మండల కేంద్రంలోని కుమ్రం భీమ్ భవన్‌లో నిర్వహించనున్న ముఖ్య సమావేశానికి హాజరు కావాలని కోరుతూ మండలంలోని సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ పటేల్‌లకు జేఏసీ చైర్మన్ మడావి గుణవంత్ రావు, కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమావే శంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ వర్గాల ప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పటేల్‌లు, సర్మేడీలు, ఉద్యోగులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను తెలియజేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని, సమావేశాన్ని విజయ వంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ వెడ్మ భగవంత్ రావు, సర్పంచ్‌లు వెడ్మ నరేష్, టేకం సురేష్, ఉప సర్పంచ్‌లు కుద్మేత రవి, సోయం కట్టి, సిడాం సత్‌పత్ రావు, కాత్లే యశ్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## కలెక్టరేట్ ఆఫీస్ ముందు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ భారీ ధర్నా

**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించలేకపోవడంతో పలువురు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందడం లేదని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిల కారణంగా విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాల యాజమాన్యాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని, ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించేలా ప్రత్యేక




ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మందమర్రి మండల అధ్యక్షులు మేడి రాజు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు జంగపల్లి రామస్వామి, నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్లపల్లి చంద్రశేఖర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు సాయిరే బాపు రావు, మోర ప్రభాకర్, చందుతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ పెన్షన్ స్కీంలో కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలి

## 1,600 వేతన పరిమితిని తక్షణం సవరించాలి

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998లో కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న వాటాను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా గణనీయంగా పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మేడ్చల్--మల్కాజిగిరి కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని చౌదరిగూడలో నిర్వహించిన సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998 నిబంధనల ప్రకారం ఉద్యోగి వేతనంలో 1? శాతం (1.66 శాతం) మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం పెన్షన్ ఫండ్‌కు చెల్లించాల్సి ఉంది. అయితే ఈ వాటా లెక్కింపునకు నెలకు 1,600 వేతన పరిమితి విధించడంతో కేంద్ర ప్రభుత్వ వాటా గరిష్ఠంగా ?26.67, అంటే సుమారు ?27 మాత్రమే అవుతోందని సంఘం నాయకులు తెలిపారు . 1998లో నిర్ణయించిన 1,600 వేతన పరిమితి ప్రస్తుత పరిస్థితుల్లో ఏమాత్రం సమంజసం కాదని నాయకులు అన్నారు. గత 28 సంవత్సరాల్లో ఉద్యోగుల వేతనాలు, ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చులు, జీవన వ్యయాలు అనేక రెట్లు పెరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వ వాటాను నిర్ణయించే వేతన పరిమితి మాత్రం మారకపోవడం దురదృష్టకరమన్నారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం కింద 4.58 లక్షల మంది పెన్షనర్లకు నెలకు ?515 కోట్లకు పైగా పెన్షన్ చెల్లింపులు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయని వారు తెలిపారు. ఇంత పెద్ద పెన్షన్ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వ వాటా ఒక్కో సభ్యునికి నెలకు కేవలం 27గా ఉండటం పునఃపరిశీలించాల్సిన అంశమన్నారు. బొగ్గు గనుల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో జీవితాంతం పనిచేసిన కార్మికులకు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. పెన్షనర్ల సంఖ్యతో పాటు జీవన వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో కోల్ మైన్స్ పెన్షన్



స్కీం ఫండ్‌కు కేంద్ర ప్రభుత్వం మరింత ఆర్థిక సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ?1,600 వేతన పరిమితిని ప్రస్తుత వేతనాలకు అనుగుణంగా పెంచడంతో పాటు, 1 శాతం కేంద్ర ప్రభుత్వ వాటాను గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998ను సమగ్రంగా సమీక్షించి, కనీస పెన్షన్ పెంపు, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డియర్‌నెస్ రిలీఫ్, పెన్షన్ ఫండ్ ఆర్థిక స్థితిపై పారదర్శక సమాచారం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. “1,600 వేతన పరిమితి 27 కేంద్ర ప్రభుత్వ వాటా” అనే 28 ఏళ్ల నాటి విధానాన్ని ఇకపై కొనసాగించకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998ను సవరించాలని వారు అన్నారు. కోల్ మైన్ పెన్షనర్లకు గౌరవప్రదమైన వృద్ధాప్య జీవితానికి తగిన పెన్షన్ భద్రత కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, జాయింట్ సెక్రెటరీలు సామంతుల నర్సింగ్ రావు, ఎం.డి. రఫిక్ అహమద్, పొగాకు రవీందర్ కోరారు.

## కాంగ్రెస్ ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

### మంచిర్యాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మంచిర్యాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మంచిర్యాల ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, అన్ని వర్గాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : ఏసీపీ ప్రకాష్ హెచ్చరిక



**జన్నారం,సెప్టెంబర్7(ప్రజాజ్యోతి)**మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా ఏసీపీ ప్రకాష్ హెచ్చరించారు. జన్నారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం రోజున లిక్కర్ షాప్ యజమానులు, లైసెన్సు దారులతో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, లక్సెట్టిపేట్ సీఐ డి. రమణమూర్తి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాష్ మాట్లాడుతూ, మద్యం విక్రయాల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం విక్రయించరాదని, వయస్సుపై అనుమానం ఉంటే గుర్తింపు కార్డు పరిశీలించిన తర్వాతే మద్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారమే షాపులను తెరిచి మూసివేయాలని,నిబంధనలకు విరుద్ధంగా సమయం దాటిన తర్వాత విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకే వ్యక్తికి అధిక మొత్తంలో మద్యం విక్రయించవద్దని, అనుమానాస్పదంగా పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే వారిపై నిఘా ఉంచాలని సూచించారు.ప్రతి షాపులో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని, సీసీ ఫుటేజీని భద్రపరచాలని తెలిపారు. లిక్కర్ షాపుల వద్ద గొడవలు, అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సు రద్దుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్.ఐ ఉదయ్ కిరణ్, లిక్కర్ షాప్ యజమానులు, లైసెన్స్ దారులు పాల్గొన్నారు

# సరండి రహదారికి పచ్చని సోయగం.. చూపు తిప్పుకోనివ్వని ప్రకృతి అందం!

**చెట్ల నీడలో చల్లని ప్రయాణం.. పచ్చదనంతో కొత్త రూపం సంతరించుకుంటున్న సరండి**

**అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తాం: సర్పంచ్ మొహర్లే బాపూజీ**

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):**ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ రహదారి ఇప్పుడు పచ్చని అందాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. రహదారికి ఇరువైపులా వరుసగా విస్తరించిన చెట్లు, వాటి కొమ్మలతో ఏర్పడిన పచ్చని తోరణాలు, మధ్యలో సాగే రహదారి చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గ్రామానికి వెళ్లే ప్రయాణికులకు ఈ పచ్చని వాతావరణం ఆహ్లాదాన్ని పంచుతోంది. ఒకప్పుడు సాధారణ గ్రామీణ రహదారిగా కనిపించిన ఈ మార్గం.. ప్రస్తుతం ఇరువైపులా చెట్లతో సహజసిద్ధమైన అందాన్ని సంతరించుకుంటోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ రహదారిపై ప్రయాణించే వారికి పచ్చని చెట్ల నీడ ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. మండుతున్న ఎండల్లో సైతం చెట్ల నీడ ప్రయాణికులకు కొంత ఉపశమనాన్ని అందిస్తోంది.

**పచ్చని రహదారి.. సరండికి ప్రత్యేక గుర్తింపు**

ఈ సందర్భంగా సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహర్లే బాపూజీ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిని కేవలం నిర్మాణ పనులకే పరిమితం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామం అందంగా కనిపించాలంటే భవనాలు, రోడ్లు మాత్రమే సరిపోవు. వాటి చుట్టూ పచ్చదనం ఉండాలి. చెట్లు ఉంటేనే గ్రామానికి సహజమైన అందం వస్తుంది. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, చల్లని వాతావరణం లభిస్తుంది. అందుకే సరండి రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను సంరక్షించడంతో పాటు, భవిష్యత్తులో మరింత పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటాం" అని బాపూజీ పేర్కొన్నారు.

**చెట్ల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ**

రహదారి పక్కన ఉన్న చెట్లు గ్రామానికి ప్రకృతి సంపద వంటివని సర్పంచ్ అన్నారు. వాటిని నరికివేయకుండా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లకు నీరు అందించడం, వాటి చుట్టూ పరిశుభ్రతను కాపాడటం, చిన్న మొక్కలను సంరక్షించడం వంటి కార్యక్రమాల్లో గ్రామస్తులు భాగస్వాములు కావాలని కోరారు. మొక్క నాటడం ఒక మంచి పని.. కానీ నాటిన మొక్కను చెట్టుగా పెంచడం అంతకంటే గొప్ప బాధ్యత. మనం నేడు కాపాడే చెట్లు రేపటి తరాలకు నీడను, స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. అందుకే పచ్చదనాన్ని ఒక కార్యక్రమంగా కాకుండా గ్రామ జీవన విధానంలో భాగంగా మార్చాలి" అని బాపూజీ అన్నారు.

**ప్రకృతితో మమేకమవుతున్న ప్రయాణం**

సరండి రహదారిపై ఇరువైపులా చెట్లు దట్టంగా పెరగడంతో రహదారి ఒక పచ్చని సొరంగంలా కనిపిస్తోంది. రహదారిపై ముందుకు సాగుతున్న కొద్దీ రెండు వైపులా కనిపించే పచ్చని చెట్ల వరుసలు ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతంలో ప్రకృతి అందాలకు ఇది ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. రహదారి పక్కన చెట్లు ఉండటం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పక్షులు, చిన్న జీవులకు కూడా ఆశ్రయం లభిస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వేసవి కాలంలో ప్రయాణికులకు నీడనిచ్చే ఈ చెట్లు.. వర్షాకాలంలో మరింత పచ్చగా మారి రహదారి అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి.

**ప్రతి ఇంటి ముందు ఒక మొక్క.. ప్రతి రహదారికి పచ్చని తోరణం**

గ్రామంలో పచ్చదనం మరింత పెంచేందుకు ప్రజల సహకారం అవసరమని సర్పంచ్ బాపూజీ తెలిపారు. ప్రతి ఇంటి ముందు ఒక మొక్క, ప్రతి ఖాళీ ప్రదేశంలో పచ్చదనం, ప్రతి రహదారి వెంట సంరక్షిత వృక్షాలు ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తాం. సరండి గ్రామం అభివృద్ధిలోనే కాకుండా పచ్చదనంలోనూ ప్రత్యేకంగా నిలవాలి. పిల్లలు, యువత మొక్కల సంరక్షణలో ముందుకు రావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే ప్రకృతిని కాపాడటమే.. గ్రామ అభివృద్ధి పనులతో పాటు ప్రకృతిని పరిరక్షించడమే తన ప్రాధాన్యతల్లో ఒకటని బాపూజీ స్పష్టం చేశారు. రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతో పాటు



పచ్చదనాన్ని పెంచితేనే గ్రామం సంపూర్ణ అభివృద్ధి సాధించినట్లవుతుందని అన్నారు. మనకు వచ్చిన పదవి శాశ్వతం కాదు.. కానీ మనం కాపాడే చెట్లు తరతరాలకు గుర్తుగా నిలుస్తాయి. అందుకే పదవిలో ఉన్నంతకాలం ప్రజలకు ఉపయోగపడే పనులతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా కృషి చేస్తాను. సరండి రహదారి మరింత పచ్చగా, పరిశుభ్రంగా, అందంగా కనిపించేలా ప్రజల సహకారంతో ముందుకు సాగుతాం అని సర్పంచ్ మొహర్లే బాపూజీ అన్నారు.

**పచ్చదనమే ప్రగతికి ప్రతీక**

సరండి రహదారికి ఇరువైపులా కనిపిస్తున్న పచ్చని చెట్ల వరుసలు గ్రామాభివృద్ధికి మరో కోణాన్ని పరిచయం చేస్తున్నాయి. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తే గ్రామాలు మరింత ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా మారుతాయనే సందేశాన్ని ఈ రహదారి అందిస్తోంది. ప్రజలు, పంచాయతీ పాలకవర్గం కలిసి చెట్లను సంరక్షిస్తే రానున్న రోజుల్లో సరండి పచ్చని గ్రామంగా ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.జర్నలిస్ట్ కృష్ణపల్లి సురేష్!.

# ప్రతి నెల 1,000 ప్యాకెట్ల రక్తం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు థలసేమియా వెల్ఫేర్ సొసైటీ వినతి**

**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో రక్త నిల్వల కొరతను నివారించి, ప్రతి నెల అవసరమైన రక్తం అందుబాటులో ఉండేలా సమగ్ర రక్తదాన ప్రణాళిక రూపొందించాలని కోరుతూ థలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు.మంచిర్యాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వల కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల నిరంతరం రక్త మార్పిడి అవసరమయ్యే థలసేమియా, సికిల్ సెల్ చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అవసరమైన రోగులకు ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, కిడ్నీ డయాలసిస్ రోగులు, రక్తహీనతతో బాధపడుతున్నవారు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైన రోగులు, రోడ్డు ప్రమాద బాధితులు తదితరులకు రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రతి నెల కనీసం 1,000 మంది రక్తదానం చేసే విధంగా 'వన్ ఇయర్ బ్లడ్ డొనేషన్ క్యాలెండర్' రూపొందించాలని కోరారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు, రెవెన్యూ, పోలీస్, సింగరేణి, విద్యాశాఖ, ఆబ్కారీ, అటవీ శాఖ, మెడికల్ కాలేజీ, కళాశాల విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు తదితర శాఖలు, సంస్థలతో సమన్వయం చేసుకొని నెలవారీ రక్తదాన శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ముందుగానే నెలవారీ రక్తదాన శిబిరాల తేదీలను నిర్ణయిస్తే రక్త నిల్వల కొరతను నివారించవచ్చని సొసైటీ ప్రతినిధులు సూచించారు. వినతిపత్రంపై జాయింట్ కలెక్టర్ చంద్రయ్య సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులకు లేఖలు రాసి రక్తదాన శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని, 'వన్ ఇయర్ బ్లడ్ డొనేషన్ క్యాలెండర్' రూపొందించేందుకు కృషి



చేస్తామని, అవసరమైన ప్రతి రోగికి రక్తం అందుబాటులో ఉండేలా సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో థలసేమియా వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చుంచు శంకర్ వర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర క్రీడల్లో కబడ్డీలో ద్వితీయ స్థానం

**మంచిర్యాల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థుల విజయ ప్రభంజనం**




**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మూడు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన క్షేత్ర క్రీడా పోటీలు 2026--27లో మంచిర్యాల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటారు. కబడ్డీ పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, జట్టు సమన్వయం, క్రమశిక్షణ, పట్టుదల, పోరాట స్ఫూర్తితో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించారు. మూడు రాష్ట్రాల నుంచి పాల్గొన్న జట్ల మధ్య జరిగిన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు రజిని, ప్రబంధక కమిటీ సభ్యులు, ఆచార్యులు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, మంచిర్యాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

**కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెట్టే విధానాలను తిప్పికొట్టాలి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 7 ప్రజా జ్యోతి** ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో కార్మికులు, ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లడంతో పాటు ప్రజలకు అందుతున్న సేవలు వ్యాపార ప్రయోజనాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్రం అందుకు విరుద్ధంగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే వరకు కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పారిశ్రామిక ప్రాంతాలు, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 'ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం.. కార్మికుల హక్కులను పరిరక్షిద్దాం.. ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొడదాం' అనే నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలిశాల కృష్ణమాచారి, కమిటీ సభ్యుడు టేకం ప్రభాకర్, జిల్లా నాయకులు నంది పద్మ, కమల, మాట్ల రాజు, తోట సమ్మయ్య, నవీన్, మోతీరాం, జగ్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 10 దరఖాస్తులు



**తిర్యాణి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 10 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో నాగేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారని తెలిపారు.ప్రధానంగా రోడ్ల సమస్యలు, పెన్షన్ల మంజూరు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలు, రేషన్ కార్డుల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను పంపించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పత్రికలు ఆలస్యమనే సాకుతో వార్తల సేకరణకు స్వస్తి ?

**జిల్లా ప్రజా సంబంధాల కార్యాలయంలో రోజువారీ వార్తలపై పర్యవేక్షణ ఏదీ ?**

**కలెక్టర్ దృష్టికి చేరాల్సిన వార్తలు గాలికేనా ?**




**వాంకిడి సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ పత్రికల్లో ప్రతిరోజూ ప్రచురితమయ్యే వార్తలను సేకరించి జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన జిల్లా ప్రజా సంబంధాల శాఖ బాధ్యతలపై నిర్లక్ష్యం కనిపిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి ముఖ్యంగా రోజువారీ పత్రికలు ఆలస్యంగా వస్తున్నాయనే కారణంతో పత్రికా వార్తల సేకరణను గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి ప్రభుత్వ శాఖలు అధికారుల పనితీరు ప్రజా సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై పత్రికల్లో వచ్చే వార్తలు అధికారుల దృష్టికి చేరడం ఎంతో కీలకం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే వార్తలు సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లినప్పుడే వాటిపై స్పందనకు సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుంది అయితే రోజువారీ పత్రికలు ఆలస్యంగా అందుతున్నాయనే కారణంతో వార్తలను సేకరించక పోవడం లేదా ఆలస్యంగా సేకరించడం జరుగుతుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి పత్రిక ఆలస్యంగా వస్తే వార్త ఆలస్యమవుతుందా? లేక ప్రజా సమస్యల పరిష్కారమే ఆలస్యమవుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు కలెక్టర్ దృష్టికి చేరుతున్నాయా? ప్రతిరోజూ పత్రికల్లో ప్రచురితమయ్యే ముఖ్యమైన వార్తలను సేకరించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నారా? అందుకు సంబంధించిన వార్తా కత్తిరింపుల దస్త్రాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా? జిల్లా యంత్రాంగానికి సంబంధించిన ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖలకు సమాచారం పంపుతున్నారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరిన స్థానికులు

## పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్ చెరువు కట్ట వద్ద పోచమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులు మంచిర్యాల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. దేవాలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావాలని కోరుకున్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ పూదరి విజయరాణి--తిరుపతి సురేఖమ్మను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, కార్పొరేటర్లు పూదరి సునీత ప్రభాకర్, నల్ల శంకర్, కర్రు శంకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## టైగర్ జోన్ రద్దు చేయాలి-ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలని వినతి




**జన్నారం,సెప్టెంబర్7(ప్రజాజ్యోతి)** టైగర్ జోన్ ను వెంటనే రద్దు చేసి, ఏకో సెన్సిటివ్ జోన్ ను పూర్తిగా ఎత్తివేయాలని కోరుతూ సోమవారం రోజున సామాజిక పోరాట సమితి ఆధ్వర్యంలో అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2012 సంవత్సరం నుండి కవ్వాల్ అడవులలో పులి జాడ లేకపోయినా, టైగర్ జోన్ ఏర్పాటు చేసిన నాటి నుండి తాము నానా రకాల ఆంక్షలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ విషయాన్ని 2012 నుండే ఎన్ టి సి ఏ కి మరియు అటవీ శాఖకు తెలిసిన విషయమేనని అన్నారు.కవ్వాల్ అభయారణ్యం అంతా టేకు మరియు ఇతర వృక్షాలతో నిండి వాతావరణం వేడెక్కి, నీటి సౌకర్యం లేకపోవడంతో పులులకు ఆవాసయోగ్యం కాదన్నది అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు.కావున టైగర్ జోన్ ను 2047 వరకు పొడిగించకుండా, వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 లోని సెక్షన్ 38 ఔ (2) ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెంటనే టైగర్ జోన్ ను రద్దు చేసి,ఏకో సెన్సిటివ్ జోన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందచేసిన వారిలో సామాజిక పోరాట సమితి కన్వీనర్ శ్రీరాములు భూమా చారి, గోలి చందు, కొండపల్లి మహేష్‌లు ఉన్నారు

# నేషనల్ హైవే 63 అలైన్‌మెంట్ మార్చొద్దు.. రైతులకు న్యాయం చేయాలి

హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు నోటీసులు నిలిపివేయాలి
ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతుల ధర్నా..
నోటీసుల ప్రతుల దహనం





**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** నేషనల్ హైవే 63 నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌తో నష్టపోతున్న హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల రైతులు సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కోర్టుల పరిధిలో కేసులు విచారణలో ఉండగానే రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేసి, నోటీసుల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావుతో పాటు రైతులు మాట్లాడుతూ.. 2023లో నేషనల్ హైవే అధికారులు పాత రోడ్డు ప్రకారం రాయపట్నం నుంచి మంచిర్యాల వరకు అలైన్‌మెంట్ రూపొందించి గెజిట్ పాస్ చేసినప్పటికీ, అనంతరం రాజకీయ ఒత్తిళ్లతో బ్రౌన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను గ్రీన్‌ఫీల్డ్‌గా మార్చారని ఆరోపించారు. ఈ మార్పు వల్ల వందలాది మంది రైతుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక రైతులకు అన్యాయం చేసే విధంగా అలైన్‌మెంట్ మార్పునకు రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కారణమయ్యారని తుల మధుసూదన్ రావు ఆరోపించారు. స్థానికేతర కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతుల భూములను లాక్కునే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఇప్పటికే ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు కారణంగా నష్టపోయిన హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల రైతులు తమ వద్ద మిగిలిన కొద్దిపాటి వ్యవసాయ భూములతో జీవనం సాగిస్తున్నారని, కొత్త అలైన్‌మెంట్‌తో వారి జీవనాధారం కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజాస్వామ్యం, రైతుల సంక్షేమంపై తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి చేసిన అలైన్‌మెంట్ మార్పును సరిచేసేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను బ్రౌన్‌ఫీల్డ్‌గా మార్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు హైకోర్టును ఆశ్రయించి న్యాయం కోసం పోరాడుతున్న సమయంలో, తుది తీర్పు వెలువడకముందే రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ఇప్పటికే జారీ చేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, హైకోర్టు తుది తీర్పు వెలువడే వరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని డిమాండ్ చేశారు. అలైన్‌మెంట్ మార్పు విషయంలో జిల్లా కలెక్టర్ రైతుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కంటే రైతుల జీవనాధారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు కూడా తన నియోజకవర్గంలోని రైతులకు జరుగుతున్న అన్యాయంపై స్పందించి, రైతుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు. నేషనల్ హైవే అలైన్‌మెంట్ మార్పు వల్ల రైతుల భూములతో పాటు ప్రజాధనం కూడా వృథా అయ్యే అవకాశం ఉందని అన్నారు. గ్రీన్‌ఫీల్డ్‌కు బదులుగా బ్రౌన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను అమలు చేయడం ద్వారా రైతుల భూములను కాపాడటంతో పాటు వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి, జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు ఉత్తర తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలో వందలాది మంది రైతుల జీవితాలకు సంబంధించిన ఇంతటి కీలకమైన అంశంపై అసెంబ్లీలో చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను చర్చకు తీసుకురావాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను మార్చి బ్రౌన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రైతులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే నోటీసులను ఉపసంహరించుకొని, రైతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు, మున్నా రాజా సిసోడియా, కాసెట్టి నాగేశ్వరరావు, బోయిని హరికృష్ణ, మేడిపల్లి సత్యంతో పాటు రైతులు వడనాల శ్యాంసుందర్, లగిశెట్టి రాజమౌళి, ఉస్మాన్ పాషా, మల్లేష్, తిరుపతి, భీమన్న, మేడిపల్లి సంపత్ తదితరులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకురాలు డా. యోగితా రాణా

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 7,ప్రజా జ్యోతి** జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా హియరింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, నోటీసులు జారీ వేగవంతం చేయాలని ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకురాలు డా. యోగితా రాణా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్ లతో కలిసి తహసిల్దార్లతో హియరింగ్ ప్రక్రియ, నోటీసుల జారీ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకురాలు మాట్లాడుతూ మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు త్వరగా జారీ చేసి హియరింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనమలిస్ జాబితాలో చిన్న చిన్న సవరణలను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు సంబంధిత ఓటరుకు నోటీసును అందజేసి రసీదు తీసుకోవాలని తెలిపారు. సమర్పించవలసిన ధృవపత్రాలను ముందే సిద్ధం చేసుకోవాలని, బూత్ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలని, 100 శాతం హియరింగ్ హాజరై ధ్రువపత్రాలు సమర్పించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హియరింగ్ చేపట్టాలని, అవసరమైన నివాస, కుల ధ్రువపత్రాలను అదే రోజు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం కార్యాచరణ




ప్రకారం హియరింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ధ్రువపత్రాలను ఏ రోజుకు అదే రోజు జారీ చేసేలా ఇప్పటికే తహసిల్దార్లను ఆదేశించడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో హియరింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం తీసుకుంటున్నామని, ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఏఐటీయూసీ సాధించిన అగ్రిమెంట్లపై బహిరంగ చర్చకు సిద్ధమా....?

**మేము చేసిన అగ్రిమెంట్లతో వస్తాం.. మీరు చేసిన అగ్రిమెంట్లు తీసుకురండి..**

**మాటలతో కాదు ఆధారాలతో మాట్లాడుదాం"ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పీ ఓసీ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఇతర కార్మిక సంఘాల నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఏఐటీయూసీ సాధించిన అగ్రిమెంట్లపై సోషల్ మీడియా, బహిరంగ వేదికల్లో విమర్శలు చేస్తున్న నాయకులు కార్మికుల సమక్షంలో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. "ఏఐటీయూసీ గెలిస్తే రెండేళ్లు.. మీరు గెలిస్తే 4 నుంచి 6 ఏళ్లు.. ఇది ఎక్కడి న్యాయం?" అని ప్రశ్నించిన ఆయన, ఏఐటీయూసీకి నాలుగేళ్ల గుర్తింపు సంఘం కాలం ఉన్నప్పటికీ, కేవలం రెండేళ్లలోనే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక కీలక అగ్రిమెంట్లు సాధించామని తెలిపారు. గతంలో 12 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న సంఘాలు కార్మికుల కోసం ఏం సాధించాయో, ఎన్ని అగ్రిమెంట్లు చేశాయో, కార్మికులకు ఎంత ప్రయోజనం కల్పించాయో వెల్లడించాలని డిమాండ్ చేశారు. "మా రెండేళ్ల పోరాటం, విజయాల లెక్కలు మేము చెబుతాం. మీరు చేసిన అగ్రిమెంట్లు తీసుకొని రండి.. ఆధారాలతో చర్చిద్దాం" అని అన్నారు. సమ్మె నోటీసు.. ఆర్ఎల్‌సీ చర్చలతో కీలక అగ్రిమెంట్లు జరిగాయని అన్నారు .ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు, ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన చర్చలు, యాజమాన్యంపై కొనసాగించిన నిరంతర ఒత్తిడి ఫలితంగా పలు కీలక డిమాండ్లపై



అంగీకారాలు సాధించామని సీతారామయ్య తెలిపారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా సాధించిన ముఖ్యమైన అంశాల్లో పెర్క్‌పై ఆదాయపు పన్నును యాజమాన్యం భరించేలా అంగీకారం, సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం, ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహణ, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో మార్పులు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, 2025--26 వాస్తవ లాభాల ప్రకటన ఉన్నాయి. అలాగే ట్రాన్స్‌ఫర్లలో మూడు సంవత్సరాల నిబంధనకు బదులుగా ఖాళీల ఆధారంగా ఒక సంవత్సరం నిబంధన, అర్హులైన సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ప్రమోషన్లు, సీబీఎస్ఈ సిలబస్ అమలు, ఈవెనింగ్ కాలేజీలకు ఎన్‌ఓసీలు, సకాలంలో మెటీరియల్ అందుబాటు, మందమర్రి క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలకు 9 శాతం హెచ్ఆర్ఏ, డిస్మిస్ కార్మికుల కేసుల పరిష్కారం, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల పరిష్కారం, మెడికల్ ఫిట్ అయిన 149 మంది డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్లు, ఖాళీ పోస్టుల భర్తీ, క్యాడర్ స్కీమ్ సమస్యల పరిష్కారం, సొంత ఇంటి పథకం తదితర 24 అంశాలపై అంగీకారాలు సాధించినట్లు ఆయన వివరించారు. "ఈ విజయాలు యాజమాన్యం దయతో వచ్చినవి కావు. కార్మికుల ఐక్యత, ఏఐటీయూసీ పోరాటం, సమ్మె నోటీసు, ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన చర్చల ద్వారా సాధించుకున్న హక్కులు" అని సీతారామయ్య స్పష్టం చేశారు. ఏఐటీయూసీ సాధించిన ప్రతి అగ్రిమెంట్ కార్మికుల హక్కుల కోసం సాగించిన పోరాటానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విమర్శలు చేస్తున్న ఇతర సంఘాల నాయకులు మాటలకే పరిమితం కాకుండా తమ హయాంలో సాధించిన అగ్రిమెంట్లు, కార్మికులకు కల్పించిన ప్రయోజనాలకు సంబంధించిన ఆధారాలతో ముందుకు రావాలని కోరారు. ఈ గేట్ మీటింగ్ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, మైనింగ్ స్టాఫ్ రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి అఫ్రోచ్ ఖాన్, ఏరియా కార్యదర్శి మూడ సుధాకర్, అధికార ప్రతినిధి గండి సతీష్, పిట్ కార్యదర్శి మోతే లచ్చన్న, ఫిట్ సహాయ కార్యదర్శి సత్తయ్య, షిఫ్ట్ ఇన్‌చార్జీలు బంబత్తుల మల్లయ్య, టీ. రాజమౌళి, ఆళ్ల వెంకట్ రెడ్డి, మల్లెత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్లను సవరించి మాలలకు న్యాయం చేయాలి




## ప్రజావాణిలో మాల సంఘాల వినతి

**సారంగాపూర్, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి:** ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాల సామాజిక వర్గానికి కేటాయించిన 22వ రోస్టర్ పాయింట్ కారణంగా రాష్ట్రంలోని మాలలు తీవ్రంగా నష్టపోతు న్నారని సారంగాపూర్ మండల మాల సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాల సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు వెలువడిన ఉద్యోగ ప్రకటనల్లో మాల సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా దక్కని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. దీని వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు 20లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రోస్టర్ పాయింట్లను సవరించే వరకు ఎలాంటి కొత్త ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మాల సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు కొంతం మురళీధర్,మాజీ సర్పంచ్ దేవి శంకర్,మాజీ ఉప సర్పంచ్ దేవి ముత్యం,చిన్నోళ్ల ఈశ్వర్, కొండ రమేష్, పిల్లి శేఖర్, సాయిచరణ్, మనోహర్, జి. గంగాధర్, ఎస్. గంగాధర్, లస్మన్న, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి



**బోథ్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** మండలంలోని కనుగుట్ట గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ యాప్ లో ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏ ఈ ఓ శ్యాంసుందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రీ యాప్ లో నమోదు చేసుకోవడం మూలంగా రైతులకు భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సేవలు పథకాలను మందులను పొందవచ్చని పేర్కొన్నారు ముఖ్యంగా పంటలు పండిన అనంతరం అమ్ముకోవడంలో ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. అలాగే యూనిక్ ఐడి నెంబర్ పొందడం మూలంగా అనేక ప్రయోజనాలు అన్నదాతలకు చేకూరుతాయని సూచించారు. అంతేకాకుండా అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ పథకాన్ని శ్రీకారం చుట్టిందని తెలిపారు. దీనిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దారిలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన



**నేరడిగొండ, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):**మండలంలోని వాగ్దారి గ్రామంలో సోమవారం ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన హియరింగ్ కార్యక్రమం విజయవంతమైంది. ఓటరు జాబితా నాణ్యతను పెంచేందుకు చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా, గతంలో జారీ చేసిన నోటీసులకు సంబంధించి గ్రామస్థులు సమర్పించిన వివిధ ధ్రువపత్రాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు.ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పుల సవరణలు, కొత్త చేర్పులు మరియు అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టబద్ధమైన ఆధారాలను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా, జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా రూపొందించడమే ఈ హియరింగ్ ముఖ్య ఉద్దేశమని అధి కారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి గ్రామ సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్, ఉపసర్పంచ్ సోయాం లక్ష్మణ్, బీఎల్ఓ సూపర్‌వైజర్ శంకర్, గ్రామ పరిపాలన అధికారి ఆడెపు రాజారాం, పంచాయతీ కార్యదర్శి నవీన్లతో పాటు వార్డుసభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుప్టి వంతెన సమస్యను వెంటనే పరిష్కరించాలి

**ఎంపీడీఓకు సామాజిక కార్యకర్త సంతోష్ సింగ్ వినతి**



**నేరడిగొండ, సెప్టెంబరు 07( ప్రజాజ్యోతి):** మండలంలోని కుప్టి గ్రామం వద్ద 4-లేన్ జాతీయ రహదారిపై ఉన్న ప్రమాదకర మలుపు, దెబ్బతిన్న వంతెన సమస్యకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ కోరారు. ఈ మేరకే సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాసాగర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ సింగ్ మాట్లాడుతూ... కుప్టి వద్ద ఉన్న ప్రమాదకర మలుపు వల్ల గతంలో దాదాపు 50 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పాత వంతెనకు రంధ్రం పడటంతో దానిపై రాకపోకలు నిలిపివేశారని, దీంతో ప్రత్యామ్నాయంగా ఉన్న మరో వంతెనపైకి వాహనాలు మళ్లించడంతో తీవ్ర ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని వివరించారు.గతంలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు అప్పటి ఎస్పీ కూడా ఈ ప్రమాదకర స్థితిని జాతీయ రహదారుల సంస్థ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఇక్కడ కొత్త వంతెన నిర్మించడంతో పాటు తక్షణమే రహదారి భద్రతా చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్, ఇన్ హెచ్ ఏ ఐ అధికారులతో పాటు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓను విజ్ఞప్తి చేశారు.

## గుర్రాల తాండలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం



**సోనాల, సెప్టెంబర్ 07 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలంలోని గుర్రాల తాండలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేను రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.మండల అధికారులు తాండలోని ప్రతి ఇంటికీ వెళ్లి నిరుపేదలు, స్వంత ఇల్లు లేనివారు, కచ్చా ఇళ్లలో నివసిస్తున్న వారి వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటారే దినేష్ మాట్లాడుతూ.. "అర్హులైన ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దూరం కాకుండా పారదర్శకంగా సర్వే నిర్వహిస్తున్నాం. గ్రామస్తులు అధికారులకు సరైన వివరాలు అందించి సహకరించాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ దేవానంద్, పంచాయతీ సెక్రటరీ తేజస్విని, డిసిసి కార్యదర్శి హరి సింగ్, ఉప సర్పంచ్ గోవన్ సింగ్ పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 7 ,( ప్రజాజ్యోతి )**ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సిఈఓ సుదర్శన్ రెడ్డి, సోమవారం సాయంత్రం ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సిఈఓ జిల్లాల వారీగా పూర్తి చేసిన నోటీసుల జారీ, ఇంకా పెండింగ్ ఉన్న నోటీసులు, హియ రింగ్ నిర్వహణ వివరాలు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ మొత్తాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ నోటీసులు, హియరింగ్ ప్రక్రియను ఉన్నతాధికారులకు వివరించారు. ప్రక్రియను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామన్నారు. వివిధ రకముల ఫారముల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ వ్యాఖ్యలు సరికావు



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ అసహనానికి నిదర్శనమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని, బాల్క సుమన్ తన పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత విమర్శలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చందనగిరి శ్రీనివాస్, ఎర్రబెల్లి రాజేష్, శ్రీనివాసరావు, పైడాకుల శ్రీనివాస్, కొక్కుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

**క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి**

**అధికారులకు అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశం**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 7** ప్రజా జ్యోతి ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.జైనూర్ మండలం ఉషేగం గ్రామానికి చెందిన జయ కళాబాయి, కోవ కమలాబాయి తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కాగజ్‌నగర్ మండలం కోయవాగుకు చెందిన కాంపెల్లి అరుణ ఒంటరి మహిళ పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం వంకులానికి చెందిన జూపాక పోచం తన పట్టా భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు.చింతలమానేపల్లి మండలం బూరేపల్లికి చెందిన జాడి భగవాన్ తన పట్టా భూమి వేరొకరి పేరుపై నమోదైందని, రికార్డులను సవరించి తన పేరుపై నమోదు చేసి పట్టా పాసుపుస్తకం అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగజ్‌నగర్ మండలం అంకుశాపూర్‌కు చెందిన నగోషా యమునబాయి వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. రెబ్బెన గోలేటి టౌన్‌షిప్‌కు చెందిన గుండేటి స్వరూప ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు సమన్వయంతో పరిశీలించి, అర్హతను బట్టి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 7 ,( ప్రజాజ్యోతి ).**రానున్న వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వినాయక ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మతాల పండుగలు సహోదర భావంతో, కలిసి మెలసి జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలు మొత్తం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైర్లను సరి చేస్తామని చెప్పారు. ఉత్సవ నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ



వంతుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. అలాగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి శోభాయాత్రకు అనుకూలంగా మారుస్తామని వివరించారు. వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

**వినాయక ఉత్సవాలు శాంతియుతంగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ జానకి షర్మిల.**

ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో గణేష్ ఉత్సవాలు మొత్తం ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖ తరుపున తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వేడుకలకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంబంధిత అధికార యంత్రాంగంతో పోలీసు శాఖ సమన్వయంతో పని చేసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినాయక ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేలా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, శాంతి కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆందోళన రాస్తారోకోలు ధర్నా

## ఆదిలాబాద్ లో మాజీ మంత్రి జోగు రామన్న అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి)** అసెంబ్లీకి శాంతి యుతంగా నిరసన తెలుపుతూ భయలు దేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు అనుసరించిన వ్యవహారాన్ని నిరసి స్తూ ఆదిలాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున నిరసనలు వెల్లు వెత్తాయి. రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, బజార్ హత్నూర్, గుడి హత్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ నార్నూర్, బేల, జైనథ్, తాంసి, తలమడుగు, బీంపూర్ తదితర మండలాల్లో బిఆర్ ఎస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకో నిర్వహించారు. ఆదిలాబాద్‌లో చేపట్టిన రాస్తారోకో కొద్ది సేపు ఉద్రక్తతకు ధారితీసింది. రోడ్డు పై బైఠా యించి ధర్నాకు దిగిన మాజీ మంత్రి జోగు రామన్న ను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా కార్యకర్తలు నినాదాలతో జాతీయ రహదారి ఒ క్క సారీగా దద్దరిల్లింది. కొద్దీ సేపు పోలీసులు కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్నాయి. ఈ రాస్తారోకో కారణంగా కొంత సేపు రాకపోకలు నిలిచిపోయాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా, కార్యకర్తలు బైఠాయించి అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది మాజీ మంత్రి జోగు రామన్న అక్రమ అరెస్టు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కాన్వాయ్‌కి అడ్డంగా పడుకొని నిరస న వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రహదారి పై కొద్దిసేపు హై టెన్షన్ వాతావరణం నెల కొంది. జోగు రామన్న అరెస్టు ను నిరసిస్తూ బీఆర్ఎస్



నాయకులు పోలీసు వాహనాలను అడ్డుకునే ప్రయ త్నం చేయగా, పోలీసులు భారీగా మోహరించి పోలీసు లకు కార్యకర్తలకు భారీతో పులాట నెలకొంది. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, హైదరాబాద్ లో మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి తో సహా మహిళా ఎమ్మెల్యేల పట్ల, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావులతో బి ఆర్ఎస్ ఎమ్మెల్యేల ను కాంగ్రెస్ ప్రభు త్వం కక్షపూరితంగా పోలీసు లతో అడ్డగించడం, కొట్టడం దుశ్చర్యలకు పాల్పడిందని ఆరోపించారు. శాంతియు తంగా నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేయడానికే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం మహిళా సమాజాన్ని అవమానపరచ డమేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదని సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ నిరసన కార్యక్ర మంలో అలాల్ అజేయ్, మె ట్టు ప్రహ్లాద్, సేవ్వా జగదీష్, దాసరి రమేష్, ఛందల రాజన్న, ధమ్మపాల్, దివిటి రాజు, బట్టు సతీష్, బుట్టి శివ, మద్దుల ఉషన్న, అనిల్, గణేష్ యాదవ్, భోజన్న, కనక రమణ, వెంకన్న, అఖి లేష్, సంతోష్, సలీం, ఏజాజ్, మోసిన్ తదితరు లు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల నేపథ్యంలో డీజే నిర్వాహకులతో పోలీసుల సమావేశం

**11 మంది డీజే నిర్వాహకులకు బైండోవర్**



**సారంగాపూర్, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి:** రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్ డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ఉన్నతాధికారులు జారీ చేసిన సూచనలను డీజే నిర్వాహకులకు వివరించారు. పరిమితికి మించి డీజే శబ్దాలు, అధిక సంఖ్యలో బాక్సులు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 11 మంది డీజే నిర్వాహకులను తహసిల్దార్ బి విజయ్ కాంత్ రావు ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు డీజే నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఎస్ఐ శ్రీకాంత్ కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 7 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అన్ని మండలాల ఎంపిడివోలతో సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గుర్తించిన లబ్ధిదారుల వివరాలు ఎంపీడీవోల లాగిన్ ల నుంచి పై స్థాయికి వెంట వెంటనే పం పాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లు త్వరిత గతిని పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. సాంకేతిక సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా మహిళ ఎమ్మెల్యేల పై దాడి అమానుషం



**బోథ్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** అసెంబ్లీ సాక్షిగా మహిళ ఎమ్మెల్యేల దాడిని తీవ్రంగా ఖండిస్తూ బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపుమేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం అమానుష మని తెలిపారు. ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులపై అసెంబ్లీ ప్రాంగణంలోనే దాడి జరగడం అత్యంత బాధాకరమే అని. ఈ ఘటనను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని మహిళా ప్రజాప్రతినిధులకు జరిగిన అవమానానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని బోథ్,సొనల మండల బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు స్వామి, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్,బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్,సొనల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ పోతన్న, సర్పంచ్ లు బాబేరా తండా రూప్చంద్, బాబేరా పద్మ రవీందర్,కంటేగావ్ సంజీవ్,నిగిని జాదవ్ పద్మ రవీందర్,పోచెర సర్పంచ్ రేఖరాజు రెడ్డి, కరత్వాడ విశ్వేశ్, మర్లపల్లి అంబాజీ , మండబొగుడ బాబులాల్,బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్,కుచులాపూర్ చంద్ర మోహన్, దన్నూర్ అసలా సదాశివ జక్కు బాపురెడ్డి, సిరిసే సంజీవ్, బత్తుల రమేష్,ఈర్లా అభిలాష్,తుల హరీశ్,గంగమల్లు,రఫీ, ఇఫ్తెకర్, ఫిరోజ్ ఖురేషి,మాజీ ఆత్మ చైర్మన్ సుభాష్,ఉప సర్పంచ్ లు అందరు మామిడిపల్లి సంతోష్, కనుగుట్ట నవ్వ రవీందర్,సొనల శ్రీకాంత్,విజయ్ కుమార్ గోపాల్,రాము జాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ జీతం చెల్లించాలి

### సెప్టెంబర్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలి



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ జీతం నిర్ణయించి చెల్లించాలని, వారి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు, వారి ఉద్యోగ భద్రత, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యురాలు పద్మావతి, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్. సమ్మక్క, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, జిల్లా కమిటీ సభ్యురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న అంగన్వాడీ ఉద్యోగుల ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయాలి

### ఐసీడీఎస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు రూ.18 వేల వేతనం నిర్ణయించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ ధర్నాకు మంచిర్యాల జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఐసీడీఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రూ.18 వేల వేతనం నిర్ణయించడం తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 9న జరిగే ఇందిరాపార్క్ ధర్నాలో జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. పద్మావతి, జిల్లా నాయకులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా ఏకిలేరు గంగాధర్



**సారంగాపూర్, సెప్టెంబర్ 7, ప్రజాజ్యోతి:** సారంగాపూర్ మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా ఏకిలేరి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కురుమ సంఘం సభ్యులు, నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కురుమ సంఘం అభివృద్ధికి, కురుమ సామాజిక వర్గం ఐక్యతకు కృషి చేస్తూ, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని గంగాధర్ తెలిపారు. మండలంలోని కురుమలు ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువకులు గంగాధర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసి, ఆయన నాయకత్వంలో మండల కురుమ సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నేతల నిరసన

### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎంపీడీవోకు వినతిపత్రం



**సారంగాపూర్, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సారంగాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాజీ సర్పంచ్ దేవి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే వినతి పత్రం అందజేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్, ఇప్ప మధుకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మన్న, గంగయ్య, సతీష్, లక్ష్మణ్, భోజన్న శ్రీధర్, ధనుంజయ్, దత్తురాం,పవార్ రాజు,గట్టు గంగాధర్,ప్రవీణ్,రమేష్ రెడ్డి,చెట్ల చిన్నయ్య బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి







రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ లో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం భారత ఎన్నికల సంఘం సూచించిన డాక్యుమెంట్ల ఆధారంగా పరిశీలన చేపట్టి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత ఈఆర్ఓలు కార్యాచరణ ప్రకారం హియరింగ్‌లు నిర్వహించి, సరైన డాక్యుమెంట్లను మాత్రమే పోర్టల్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ లాగిన్‌లలో పెండింగ్ ప్రక్రియ త్వరగా క్లియర్ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించి జిల్లా స్థాయిలో, ఈఆర్ఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు నోటీసులు అందించిన వెంటనే సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే దాదాపు 70 శాతం నోటీసులు జారీ చేశామని, మిగిలిన నోటీసులను కూడా త్వరలో పూర్తిగా అందిస్తామని తెలిపారు. కార్యాచరణ ప్రకారం హియరింగ్‌లు నిర్వహిస్తున్నామని, ఓటర్లు సరైన డాక్యుమెంట్లు సమర్పించేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు .పెండింగ్‌లో ఉన్న నో మ్యాపింగ్, అనామోలీస్‌కు సంబంధించిన ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వానాకాలం 2026--27 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోళ్ల కోసం సమగ్ర కార్యాచరణ రూపొందించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మెప్మా, డీసీఎంఎస్ అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం 2026--27 సీజన్‌కు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి సిద్ధం చేయాలని సూచించారు. సంబంధిత కొనుగోలు ఏజెన్సీలతో సన్నాహక సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎత్తైన, చదునైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి సంబంధిత ఏజెన్సీలు అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అక్టోబర్ 1వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, పీసీఎస్‌ఏపీ దరఖాస్తులోని 16 ప్రశ్నలకు సంబంధించిన రియల్‌టైమ్ ఫోటోలను నమోదు చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల రీ-కన్ఫర్మేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతుందని, ట్రక్ షీట్ల జనరేషన్, గోనె సంచుల నిర్వహణ, లారీలకు జియో ట్యాగింగ్ ద్వారా కొనుగోలు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు, జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వి. రాములు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లి - లక్సెట్టిపేట ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి నిజామోద్దీన్‌కు ఘన సన్మానం



**దండేపల్లి, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** దండేపల్లి-లక్సెట్టిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నిజామోద్దీన్ ను సోమవారం మండలంలోని తాళ్ళపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతి నిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలుపడమే కాకుండా, స్వీట్లు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, సర్పంచులు కుర్సెంగ కళావతి, జైనేని రాజవ్వ, ఉపసర్పంచులు పుట్టపాక తిరుపతి, మర్సుకోల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ మర్సుకోల్ల లచ్చు పటేల్ పాల్గొన్నారు. అలాగే నాయకులు మాడ దయాకర్, బట్టు రాజయ్య, జైనేని భీమయ్య, దావూద్ ఖాన్, పోడేటి లక్ష్మన్ గౌడ్, ఖాదర్, ఎర్రం మల్లేష్, మార్నేని పద్మ, భీమక్క, గొల్ల సత్తయ్య, ఇండ్ల నగేష్, లక్కాకుల రాజశేఖర్, సాదిక్, అనీఫ్, భూత రాజేందర్, అలిశెట్టి భాస్కర్, ఎర్రం రెడ్డి, తాజ్జుబాబా, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 420 హామీలను వెంటనే నెరవేర్చాలి: బీఆర్ఎస్



**దండేపల్లి, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలతో పాటు 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి రావలసిన ప్రయోజనాలను అందించాలని దండేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దండేపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రీవెన్స్ అధికారికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... 100 రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వందల రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఆడబిడ్డలకు 'మహాలక్ష్మి' పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, ఉచిత స్కూటీలు తక్షణమే అందించాలన్నారు. రైతులకు 'రైతు భరోసా', పంటలకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు రైతు కూలీలకు ఏటా రూ.12,000 సాయం అందించాలని డిమాండ్ చేశారు.అలాగే ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు 'ఇందిరమ్మ ఇల్లు', నిరుద్యోగులకు ఉద్యోగ ప్రకటనలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన రూ.4,000 పింఛన్, ఆటో కార్మికులకు ఏటా రూ.12,000 ఆర్థిక సాయం అందించాలని కోరారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ డిక్లరేషన్లను అమలు చేయడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ఆగిపోయిన పారిశుధ్య నిర్వహణను వెంటనే చేపట్టాలని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించడం మానుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల బీఆర్ఎస్ నాయకుడు చుంచు శ్రీనివాస్, నాయకులు పసర్తి అనిల్,లింగన్న, అజయ్, తింక్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలలో అల్పాహార కార్యక్రమం ప్రారంభం



**దండేపల్లి, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల విద్యార్థుల అల్పాహార (బ్రేక్‌ఫాస్ట్) కార్యక్రమాన్ని సోమవారం దండేపల్లిలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల ఆరోగ్యం, చదువును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్యార్థులందరూ ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు హాజరై అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి సర్పంచ్ రాజేశ్వర్ నాయక్, ఉప సర్పంచ్ సిరికొండ నవీన్, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గద్దం త్రిమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘర్ష రాజేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ఏఎన్ఎంలకు సూపర్‌వైజర్ ప్రమోషన్లు కల్పించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలపై పెరుగుతున్న ఆన్‌లైన్ పని భారం తగ్గించాలని, అర్హులైన ఏఎన్ఎంలకు సూపర్‌వైజర్ ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్‌కు ఏఎన్ఎంలు, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన 15 డిమాండ్ల వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి మౌలాలి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. అధిక లక్ష్యాలు విధించడం, వాటిని ప్రతి వారం, ప్రతి నెలా అధిగమించాలంటూ ఒత్తిడి చేయడం, ఒకే సమయంలో ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించడం వల్ల ఏఎన్ఎంలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. పని భారం తగ్గించి, క్షేత్రస్థాయి సిబ్బందికి అనుకూలమైన పని వాతావరణం కల్పించాలని కోరారు. రెగ్యులర్ ఏఎన్ఎంలకు ఎల్‌హెచ్‌వీ శిక్షణ పూర్తి కాలేదనే కారణంతో 12, 18 సంవత్సరాల ప్రత్యేక ప్రమోషన్ నల్ పోస్టు ఇంక్రిమెంట్లు మంజూరు కావడం లేదని, దీంతో వారు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ ఖర్చుతో ఎల్‌హెచ్‌వీ శిక్షణ ఇప్పించాలని, శిక్షణ పూర్తయ్యే వరకు పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హత కలిగిన ఏఎన్ఎంలందరికీ సూపర్‌వైజర్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 1,931 ఏపీహెచ్ఏ ఫిమేల్ పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎంల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ ప్రయోజనాలు అందించాల ని కోరారు. ప్రతి పనికి ఆభా లింకింగ్ విధానం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నందున ఆ విధానాన్ని తొలగించాలని, జీతంతో కూడిన ఎఫ్‌టీఏను అందించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలపై చర్చించాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి తగిన సూచనలు పంపించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పద్మావతి, మంగుభాయి, వసంత, విజయదర్శిన్, కృష్ణవేణి, యేసువర, సుజాత, నరసమ్మ, మీనా తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ బర్తరఫ్‌ను తీవ్రంగా ఖండించిన పద్మశాలి సంఘం




**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మంత్రి వర్గం నుంచి బీసీ, పద్మశాలి వర్గానికి చెందిన శ్రీమతి కొండా సురేఖను తొలగించడాన్ని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ.. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడానికి సరైన కారణం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఒక పద్మశాలి బిడ్డను మంత్రి వర్గం నుంచి తొలగించినా రాష్ట్రంలోని పద్మశాలి సంఘాల నాయకులు గత వారం రోజులుగా స్పందించక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర, జిల్లా పద్మశాలి సంఘాలతో పాటు అఖిల భారత పద్మశాలి సంఘం నాయకులు వెంటనే స్పందించి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాలను కలుపుకొని కొండా సురేఖ బర్తరఫ్‌కు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాలు, పదవుల కోసం పార్టీలు మారే నాయకులు కాకుండా, పద్మశాలి సమాజం ప్రయోజనాల కోసం నిలబడాల్సిన సమయం ఇదేనని అన్నారు. ఈ విషయంలో వెంటనే స్పందించకపోతే భవిష్యత్తులో పద్మశాలి సమాజం, బీసీ వర్గాలు ఆయా నాయకులను నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు నిర్వహించడం చేతకాకపోతే పదవులకు రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని పద్మశాలి సంఘాల నాయకులకు సూచించారు

## మార్కండేయ ఆలయంలో మహాలింగానికి పంచామృతాభిషేకం



**దండేపల్లి, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** సర్వేశం ఏకాదశి, శ్రావణ మాసపు నాలుగో చివరి సోమవారాన్ని పురస్కరించుకుని దండేపల్లిలోని పద్మశాలి భవన్‌లో గల శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో శ్రావణ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు శ్రీ సాంబారి కిషన్ శాస్త్రి ఆధ్వర్యంలో శివుని మహాలింగానికి పంచామృతాభిషేకం, మహార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై శ్రీ మార్కండేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి**



**మంచిర్యాల, సెప్టెంబర్ 7:** తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మంచిర్యాల జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా నుంచి 10 వేల మందికి తగ్గకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ జిల్లా కో-చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ అత్తె సుధాకర్, బొడ్డు శ్రావణ్‌కుమార్, వైస్ చైర్మన్లు సూరినేని గంగాధర్, నాగుల గోపాల్, సెక్రటరీలు తంగళ్లపల్లి తిరుపతి, సత్యనారాయణ, అజయ్ ప్రశాంత్, ప్రకాష్, అభిషేక్‌తో పాటు టీజీవో, టీఎన్జీవో నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు, జిల్లా పరిధిలోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యేలపై దాడి..
# బెల్లంపల్లిలో నిరసన తెలిపిన నాయకుల అరెస్ట్

**రాస్తారోకో చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి బెల్లంపల్లి నుంచి మాదారం పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు..**



**తాండూర్ సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి** అసెంబ్లీలో ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని తీవ్రంగా నిరసిస్తూ బెల్లంపల్లి పట్టణంలో నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేసి, బెల్లంపల్లి పట్టణం నుంచి మాదారం పోలీస్ స్టేషన్‌కు తరలించడం తీవ్రంగా ఖండిస్తున్నాము.ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ, ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడి చేయడం ఒకవైపు, ఆ దాడిని ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన నాయకులను అరెస్ట్ చేయడం మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ అసహనం, అణచివేత ధోరణికి నిదర్శనమని నాయకులు మండిపడ్డారు.అసెంబ్లీలో ఎమ్మెల్యేలపై దాడి చేస్తే తప్పు కాదు..దాన్ని ప్రశ్నిస్తే మాత్రం అరెస్టా? ' అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కూడా ప్రభుత్వం పోలీసు బలంతో అణచివేయాలని చూస్తోందని, అరెస్టులు, కేసులు, బెదిరింపులతో నాయకులను భయపెట్టలేరని స్పష్టం చేశారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపుతామని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకుంటే అది వారి భ్రమ మాత్రమే ఎమ్మెల్యేలపై దాడి జరిగితే చూస్తూ ఊరుకునేది లేదు.. ప్రజాస్వామ్య గొంతుకలను అణచివేస్తే సహించేది లేదు..అక్రమ అరెస్టులకు భయపడేది లేదు.. పోలీసు కేసులకు వెనక్కి తగ్గేది లేదు! ఈ రోజు బెల్లంపల్లిలో కొంతమందిని అరెస్ట్ చేయొచ్చు.. కానీ ప్రజల గొంతుకను అరెస్ట్ చేయడం ఎవరి తరం కాదు! ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ఎమ్మెల్యేల హక్కుల కోసం, ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు కోసం దీ:నా, దీ:నా పోరాటం ఆగదు.. వెనక్కి తగ్గదు.. మరింత ఉధృతంగా కొనసాగుతుంది! అణచివేత ఎంత పెరిగితే.. మా పోరాటం అంత బలంగా సాగుతుంది! అరెస్టు చేసిన వారిలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ పట్టణ అధ్యక్షులు నూనెటి సత్యనారాయణ, నాయకులు మద్దెల గోపి కృష్ణ,రెవెళ్లి విజయ్,సబ్బని అరుణ్,ఎరుకాల సుందర్ రావు,ధర్మేందర్ ఉన్నారు

# కలం మాట్లాడితే... అదే జర్నలిజం



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** జర్నలిజం అంటే అక్షరాలను వరుసగా పేర్చడం కాదు నిజాన్ని నడిపించడం. కనిపించిన ప్రతి విషయాన్ని వార్తగా మార్చడం కాదు... కనిపించని వాస్తవాన్ని వెలుగులోకి తీసుకురావడం. మౌనంగా ఉన్న ప్రజల తరఫున ప్రశ్నించడం, వినిపించని గొంతులకు వేదిక కల్పించడం, పట్టించుకోని సమస్యలను సమాజం ముందుంచడం ఇదే జర్నలిజం అసలు సారాంశం. జర్నలిస్టు చేతిలోని కలం చిన్నదిగా కనిపించవచ్చు కానీ ఆ కలం వెనుక ఉన్న బాధ్యత ఎంతో పెద్దది. ఒక అక్షరం ఒకరి గౌరవాన్ని ప్రభావితం చేయగలదు; ఒక వార్త ఒక సమస్యపై అధికారుల దృష్టిని మళ్లించగలదు; ఒక నిజమైన కథనం ఎన్నో కుటుంబాలకు న్యాయం జరిగే మార్గాన్ని చూపగలదు. అందుకే కలం పదునుగా ఉండాలి... కానీ బాధ్యత లేకుండా కాదు. ప్రశ్న గట్టిగా ఉండాలి.. కానీ వాస్తవం ఆధారంగా ఉండాలి. జర్నలిస్టుకు ఎవరు నచ్చారు? ఎవరు నచ్చలేదు? అనేది వార్తకు ప్రమాణం కాదు. ఏది నిజం? ఏది ప్రజా ప్రయోజనం? ఏది సమాజానికి అవసరమైన సమాచారం? అన్నదే ప్రమాణం కావాలి. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించినప్పుడు కూడా ఆధారాలతో మాట్లాడాలి; సామాన్యుడి సమస్యను రాసేటప్పుడు కూడా అతని గౌరవాన్ని కాపాడాలి. ఎందుకంటే జర్నలిజం లక్ష్యం ఎవరినైనా కించపరచడం కాదు వాస్తవాన్ని ప్రజల ముందుంచడం. ప్రలోభాలు రావచ్చు ఒత్తిళ్లు ఎదురుకావచ్చు విమర్శలు వినిపించవచ్చు అయినా విలువలను వదలకుండా నిలబడే కలమే నిజమైన కలం. పదవుల కోసం కాదు... ప్రజల కోసం రాసే అక్షరాలకే కాలం విలువ ఇస్తుంది. ఎవరి మెప్పు కోసం కాకుండా వాస్తవం కోసం రాసిన వార్తే రేపటి చరిత్రలో నిలిచిపోతుంది. గ్రామం చివరన ఉన్న ఓ చిన్న సమస్య నుంచి దేశాన్ని ప్రభావితం చేసే పెద్ద అంశం వరకు ప్రతి వార్తకు తనదైన ప్రాధాన్యత ఉంటుంది. ఒక పల్లె రహదారి, తాగునీటి సమస్య, రైతు కష్టం, విద్యార్థి ఇబ్బంది, ప్రభుత్వ పథకం అమలులో లోపం... ఇవన్నీ కూడా ప్రజల జీవితాలకు సంబంధించిన అంశాలే. ప్రజల జీవితాన్ని తాకే ప్రతి సమస్యకు జర్నలిజం ఒక అద్దంలా నిలవాలి. సోషల్ మీడియా వేగం పెరిగిన ఈ కాలంలో జర్నలిస్టు బాధ్యత మరింత పెరిగింది. ముందుగా వార్త ఇవ్వాలనే తొందరలో నిజాన్ని కోల్పోకూడదు. నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడం కంటే, కొంత ఆలస్యమైనా ధృవీకరించిన సమాచారాన్ని ఇవ్వడం మేలు. ఎందుకంటే వార్తను తొలగించవచ్చు... కానీ ఒకసారి దెబ్బతిన్న విశ్వాసాన్ని తిరిగి సంపాదించడం అంత సులభం కాదు. జర్నలిజం అంటే కేవలం మైక్ పట్టుకోవడం కాదు కెమెరా ముందు నిలబడటం కాదు పత్రికలో పేరు రావడం కాదు. ప్రజల మధ్యకు వెళ్లడం, వారి మాట వినడం, సమస్యను అర్థం చేసుకోవడం, వాస్తవాలను పరిశీలించడం, బాధ్యతతో రాయడం అదే అసలైన పత్రికారిత్యం. ఒక నిజమైన జర్నలిస్టు తన కలాన్ని ఎవరి మీద ద్వేషంతో నడపడు. సమాజం కోసం నడుపుతాడు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకోవడం కంటే సమస్యను ప్రశ్నిస్తాడు. సంచలనాన్ని వెతకడం కంటే పరిష్కారాన్ని కోరుకుంటాడు. తాత్కాలిక ప్రశంసల కంటే శాశ్వతమైన విశ్వాసాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తాడు. కలం వంగితే వార్త వంగుతుంది... వార్త వంగితే వాస్తవం మరుగునపడుతుంది. అందుకే జర్నలిస్టు తన కలాన్ని నిజాయితీతో నడపాలి. ఆ కలానికి రాజకీయ రంగు ఉండకూడదు, వ్యక్తిగత కక్ష ఉండకూడదు, స్వార్థ ప్రయోజనం ఉండకూడదు. ప్రజా ప్రయోజనమే దాని దిశ కావాలి. చివరికి జర్నలిస్టు సంపాదించాల్సింది డబ్బు మాత్రమే కాదు... ప్రజల నమ్మకం. ఆ నమ్మకమే అతని నిజమైన గుర్తింపు. కాలం మారుతుంది, పత్రికలు మారుతాయి, సాంకేతికత మారుతుంది, వార్తను అందించే విధానం మారుతుంది... కానీ నిజం విలువ మాత్రం ఎప్పటికీ మారదు. అక్షరం నిజం వైపు నిలిస్తే అది వార్త వార్త ప్రజల వైపు నిలిస్తే అది జర్నలిజం జర్నలిజం న్యాయం వైపు నిలిస్తే అది చరిత్ర. అదే విలువలతో కూడిన జర్నలిజం. అదే బాధ్యతగల జర్నలిస్టు గుర్తింపు. అదే ప్రజాస్వామ్యానికి బలమైన కలం!.

## బాల్ బ్యాడ్మింటన్‌లో ఎస్ఆర్పీ 1/ఎస్ఆర్పీ-3 జట్టు విజయం



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏలో భాగంగా నిర్వహిస్తున్న అంతర్ విభాగ క్రీడా పోటీల్లో సోమవారం బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొని హోరాహోరీగా తలపడ్డాయి. తొలుత ఆర్కే-7/ఆర్కే-ఎన్టీ జట్టు, అదర్స్ జట్టు మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో అదర్స్ జట్టు విజయం సాధించింది రెండో మ్యాచ్‌లో ఎస్ఆర్పీ-1/ఎస్ఆర్పీ-3/3ఏ జట్టు, ఆర్కే-5/ఐకే-ఓసీ/ఐకే-1ఏ జట్టుతో తలపడగా ఎస్ఆర్పీ-1/ఎస్ఆర్పీ-3/3ఏ జట్టు విజయం సాధించింది.ఫైనల్ మ్యాచ్‌లో అదర్స్ జట్టు, ఎస్ఆర్పీ-1/ఎస్ఆర్పీ-3/3ఏ జట్టు తలపడగా తీవ్ర ఉత్కంఠ మధ్య సాగిన పోరులో ఎస్ఆర్పీ-1/ఎస్ఆర్పీ-3/3ఏ జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. అదర్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. కాగా, మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా అంతర్ విభాగ క్రీడా పోటీల్లో భాగంగా ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి కి తులం బంగారం ఎటుపాయే?

**--మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్.**



**లక్షెట్టిపేట సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి)** కళ్యాణ లక్ష్మి కి తులం బంగారం ఎటుపాయేనని బీఆర్ఎస్ నాయకులు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలు ఏమైందని అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ లో నిరసన తెలిపి అనంతరం ఎంపీడీఓ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి వెయ్యి రోజులయినా పట్టించుకోవడం లేదన్నారు. ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సార్లు అయినా రోడ్లపై ధర్నాలు చేయడానికి వెనకాడేది లేదన్నారు.ఎమ్మెల్యే లు, మంత్రులు అక్రమ సంపాదన కు అలవాటు పడి ప్రజలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులకు ఫించన్ పెంచుతాము, కళ్యాణ లక్ష్మి కి తులం బంగారం కలిపి ఇస్తామన్నారు, వితంతు ఫించన్ పెంచుతామన్నారు ఇలా అన్ని రంగాలకు అన్యాయం చేయడంతో పాటు సీఎం కేసీఆర్ రాజీనామా కోరుతూ వితండవాదం చేయడం కాంగ్రెస్ నాయకులకే దక్కిందన్నారు. 420 హామీలు, 6 గ్యారంటీలు ఎక్కడ అమలు అయ్యాయో చూపాలన్నారు. అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల తీరును ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు కాంగ్రెస్ మంచి పాలన అందించడం లేదని అన్నారు. అనంతరం రోడ్డుపై నినాదాలు చేసి, ఎంపీడీఓ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చుంచు చిన్నయ్య,అంకతి గంగాధర్, గరిసె రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల బాటలో సమతా సైనిక్ దళ్

## ప్రతి గ్రామానికీ సమానత్వ సందేశం.. ఇంటింటికీ రాజ్యాంగ చైతన్యం

## జాతీయ స్థాయిలో ఏకీకృత అంబేద్కర్‌వాద శక్తిగా తీర్చిదిద్దాలి మార్షల్ దుర్గం సందీప్ పిలుపు

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమతా సైనిక్ దళ్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్షల్ దుర్గం సందీప్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్‌ను జాతీయ స్థాయిలో బలమైన, క్రమశిక్షణతో కూడిన, ఏకీకృత అంబేద్కర్‌వాద సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వాంకిడి మండలంలోని కనర్గావ్ గ్రామంలో సమతా సైనిక్ దళ్ మార్షల్స్ పర్యటించారు. గ్రామంలోని వైశాలి బుద్ధ విహార్‌ను సందర్శించిన అనంతరం గ్రామంలో సమతా సైనిక్ దళ్ సిద్ధాంతాలు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి సమతా సైనిక్ దళ్ లక్ష్యాలు, సంస్థ నిర్మాణం, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు.

### అంబేద్కర్ ఆలోచనలే మార్గదర్శకం

ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి ఉప్రే విజయ్ మాట్లాడుతూ, అంబేద్కర్ భావజాలాన్ని ప్రతిబింబించే బలమైన జాతీయ స్థాయి సంస్థగా సమతా సైనిక్ దళ్ పనిచేస్తోందన్నారు. సమాజంలోని ప్రతి వర్గాన్ని సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల దిశగా చైతన్యపరచడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంబేద్కర్ భావజాలాన్ని కేవలం సభలు, సమావేశాలకే పరిమితం చేయకుండా ప్రజల నిత్యజీవితంలో ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి సంస్థను బలోపేతం చేసి, యువతను చైతన్యపరచి, రాజ్యాంగంపై అవగాహన పెంచే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమతా సైనిక్ దళ్‌లో అధిక సంఖ్యలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయని మహనీయుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్షల్ దుర్గం సందీప్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన ఉద్యమాన్ని ప్రారంభించిన కాలంలో అనేక ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తన లక్ష్యం నుంచి ఏమాత్రం వెనకడుగు వేయలేదన్నారు. పరిమిత వనరులు, కొద్దిమంది సహచరులు, ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ సామాజిక సమానత్వం కోసం



ఆయన నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. బాబాసాహెబ్ పోరాటం ఒక్క వ్యక్తి కోసం జరిగినది కాదని, తరతరాల ప్రజలకు గౌరవప్రదమైన జీవితం, సమాన హక్కులు, సామాజిక న్యాయం అందించాలనే మహోన్నత లక్ష్యంతో సాగిందని అన్నారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు

### హక్కుల వెనుక అంబేద్కర్ పోరాటం

నేడు దేశంలోని పౌరులు అనుభవిస్తున్న అనేక హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వ భావన, రాజ్యాంగ పరిరక్షణ వంటి విలువల వెనుక బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత కృషి ఉందని దుర్గం సందీప్ అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన గౌరవం, సమాన అవకాశాలను కల్పించే దిశగా నిలిచిందని తెలిపారు. రాజ్యాంగ విలువలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం, ప్రజల్లో హక్కులు బాధ్యతలపై చైతన్యం కల్పించడం నేటి తరానికి ఉన్న ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.

### గ్రామం నుంచి జాతీయ స్థాయి వరకు సంస్థ నిర్మాణం

సమతా సైనిక్ దళ్‌ను కేవలం ఒక సంస్థగా కాకుండా సామాజిక చైతన్య వేదికగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి సమావేశాలు, అధ్యయన వేదికలు, రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు యువతను సంస్థతో అనుసంధానం చేయాలని సూచించారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, సోషల్ మీడియా ద్వారా అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వ సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి నగరం, ప్రతి వాడ, ప్రతి ఇంటికి సమతా సైనిక్ దళ్ సిద్ధాంతాలను చేరవేయాలని అన్నారు.

### కులమతాలకు అతీతంగా సమానత్వమే లక్ష్యం



ఈ దేశం ఏ ఒక్క కులానికో, మతానికో, వర్గానికో పరిమితం కాదని, ప్రతి భారతీయుడికి సమానంగా చెందిన దేశమని దుర్గం సందీప్ అన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం, అవకాశాలు లభించే సమాజ నిర్మాణమే సమతా సైనిక్ దళ్ లక్ష్యమని వివరించారు. సామాజిక అసమానతలను తొలగించేందుకు ప్రజల్లో చైతన్యం పెరగాలని, యువత రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

### బలమైన సంస్థ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

సంస్థ బలపడటం అంటే కేవలం సభ్యుల సంఖ్య పెరగడం మాత్రమే కాదని, సిద్ధాంతం పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, ప్రజల పట్ల సేవాభావం కలిగి ఉన్న కార్యకర్తల నిర్మాణమే అసలైన బలం అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గాన్ని ఆచరణలోకి తీసుకురావాలి. సమానత్వం కోసం నిలబడాలి.. రాజ్యాంగ విలువలను కాపాడాలి.. సామాజిక న్యాయం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. బలమైన, క్రమశిక్షణతో కూడిన, సిద్ధాంతపరమైన పునాదులు కలిగిన సమతా సైనిక్ దళ్‌ను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని మార్షల్ దుర్గం సందీప్ పిలుపునిచ్చారు. కనర్గావ్‌లో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు అంబేద్కర్ భావజాలం, రాజ్యాంగ విలువలు, సమతా సైనిక్ దళ్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, ప్రతాప్ రామ్టెంకే, మిలింద్ దుర్గే, ప్రశాంత్ జాడే, డోంగ్రే రమేష్, కనర్గావ్ గ్రామస్తులు మొండి ప్రకాష్, మధుకర్, భీమ్ రావు, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం

### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**అసిఫాబాద్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, మాజీ ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కే. శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో జర్నలిస్టులు, సంఘం నాయకులు కేక్ కట్ చేసి శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం శ్రీనివాస్‌రెడ్డి అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా శ్రీనివాస్‌రెడ్డి సేవలు గుర్తుండిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు నగరారే తారు, దేవనూరి రమేష్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి శ్రీధర్, జర్నలిస్టులు మేకల శ్రీనివాస్, సురేష్‌చారి, అబ్దుల్ హన్నన్, రాధాకృష్ణచారి, సయ్యద్ సోజర్, భాస్కరాచారి, అబ్దుల్ గఫ్ఫార్, సయ్యద్ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ తీరుపై ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం




**మంచిర్యాల, 7, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ అసెంబ్లీలో సోమవారం చోటుచేసుకున్న పరిణామాలపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన కేటీఆర్ బయట ధర్నాలు, ఆందోళనలకు పరిమితం కావడం సరికాదని అన్నారు. విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, ముఖ్యంగా మహిళా కానిస్టేబుళ్ల పట్ల దురుసుగా వ్యవహరించడాన్ని ఎంపీ వంశీకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రజలకు రక్షణ కల్పించేందుకు విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడులు లేదా దురుసు ప్రవర్తనకు పాల్పడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ రాజకీయ వ్యవహారశైలిపై విమర్శలు గుప్పించిన ఎంపీ వంశీకృష్ణ "వెనుక నుంచి పొడిచే తీరుతో కేటీఆర్‌కు 'కట్టప్ప' అనే పేరు సరిపోతుందేమో" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన సొంత పార్టీ నేతలు, ఎమ్మెల్యేల విషయంలోనూ కేటీఆర్ వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ప్రశ్నలు సంధించారు. యువత, విద్యార్థులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని ఎంపీ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాజకీయ పార్టీలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. అసెంబ్లీలో దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తమ పార్టీ నేతల విషయంలో కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని ఎంపీ వంశీకృష్ణ ప్రశ్నించారు. దళితుల ఆత్మగౌరవం, గౌరవప్రదమైన స్థానాన్ని కాపాడే విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబించవద్దని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. సామాజిక న్యాయం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోమని తెలిపారు.

## గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన సీపీ అంబర్ కిశోర్ ఝూ



**మంచిర్యాల, 7,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో సీపీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన ఫిర్యాదులను చట్టబద్ధంగా, పారదర్శకంగా, సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను సీపీ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించడమే తమ లక్ష్యమని సీపీ అంబర్ కిశోర్ ఝూ తెలిపారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకానికి ప్రతిరూపం.. అభివృద్ధి కోసం నిరంతర తపన పెట్కులే విజయ్



**ఆసిఫాబాద్ ఆర్సీ,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం ముందుండే ప్రజాప్రతినిధుల్లో సరండి గ్రామపంచాయతీ 3వ వార్డు సభ్యుడు పెట్కులే విజయ్ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రజలతో మమేకమై, వారి అవసరాలను తెలుసుకుంటూ, గ్రామాభి వృద్ధిలో తన వంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన తర్వాత పదవిని కేవలం హోదాగా కాకుండా ఒక బాధ్యతగా, ప్రజలకు సేవ చేసే అవకా శంగా భావిస్తూ పనిచేయడం విజయ్ ప్రత్యేకతగా చెప్పవచ్చు. వార్డు ప్రజలు ఏ సమస్యతో తనను సంప్రదించినా ఓపికగా విని, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని పరిష్కారం దిశగా అడుగులు వేయడంలో ముందుంటున్నారు.

**వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

3వ వార్డులో మౌలిక వసతులు మెరుగుపడాలని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావాలని విజయ్ ఆకాంక్షిస్తున్నారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజల సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. అభివృద్ధి అనేది ఒక్కరోజులో జరిగే ప్రక్రియ కాదని.. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, ప్రజాప్రతినిధుల చొరవతోనే గ్రామం ముందుకు సాగుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలనే విధానాన్ని అవలంబిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

**ప్రజలతో మమేకమై..**

విజయ్ పనితీరులో మరో ప్రత్యేకత ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం. వార్డులోని ప్రతి కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా తన వంతు సహకారం అందిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. యువతను ప్రోత్సహించడం, గ్రామంలో ఐక్యతను పెంపొందించ డం, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు.

**మాటలకంటే చేతల్లో చూపించాలనే ఆలోచన**

ప్రజాసేవలో మాటలకంటే పనికే విలువ ఉంటుందని నమ్మే విజయ్ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిం చేందుకు ప్రయత్నిస్తున్నారు. సమస్య ఎదురైతే దానిని పక్కన పెట్టకుండా, పరిష్కారం కోసం సంబంధిత వ్యక్తులు, అధికారులతో మాట్లాడి ముందుకు తీసుకెళ్లాలనే తపన ఆయనలో కనిపిస్తుందని స్థానికులు అంటున్నారు. ప్రజల సమస్య వింటే స్పందించాలి.. స్పందించిన తర్వాత పరిష్కారం కోసం ప్రయత్నించాలి.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి అనే ఆలోచనతో పనిచేస్తున్న విజయ్, 3వ వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేయాలని భావిస్తున్నారు.

**నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే విజయ్ లక్ష్యం**

ప్రజలు ఇచ్చిన అవకాశం తనకు దక్కిన గౌరవం మాత్రమే కాకుండా ఒక బాధ్యత అని భావిస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్న పెట్కులే విజయ్.. రాబోయే రోజుల్లో 3వ వార్డులో మరింత అభివృద్ధి జరిగేలా తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తాననే ధీమాతో ముందుకు సాగుతున్నారు.ప్రజల మధ్య ఉండే నాయకత్వం.. సమస్యలపై స్పందించే మనస్తత్వం.. అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచన.. ప్రజాసేవ పట్ల నిబద్ధత ఈ లక్షణాలతో పెట్కులే విజయ్ సరండి గ్రామపంచాయతీ 3వ వార్డు ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ.. నా వార్డు నా బాధ్యత, నా ప్రజలు నా కుటుంబం అనే భావనతో ముందుకు సాగుతున్న పెట్కులే విజయ్‌కు ప్రజల నుంచి అభినందనలు లభిస్తున్నాయి.

## రామ్‌నగర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 7 ప్రజాజ్యోతి జిల్లా క్రైమ్ రిపోర్టర్.** మున్నా ఖాన్.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని రామ్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నారాయణ, వార్డు సభ్యురాలు తురుసు బాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.నూతనంగా నిర్మించిన ఇంటిలో కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సంప్రదాయ బద్ధంగా గృహప్రవేశం చేశారు. ఇన్నాళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు కావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నూతన ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు స్థానికులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసి, నిర్మాణానికి అవసరమైన సహాయం అందించాలని కోరారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన ఇంట్లో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని నాయకులు ఆకాంక్షించారు. గృహప్రవేశ కార్యక్రమానికి స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఇంటి యజమానులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండోకర్ అనిల్‌తో బెండరే వినేష్ పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల నవ్వుల్లోనే గ్రామ భవిష్యత్తు

**సరండి అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ మొహర్లే బాపూజీ ప్రత్యేక పరిశీలన**

**చిన్నారుల క్షేమం అడిగి తెలుసుకున్న సర్పంచ్.. మౌలిక వసతులపై కార్యదర్శి సోనంతో సమీక్ష**

**పిల్లల పట్ల చూపే శ్రద్ధే.. రేపటి సమాజానికి వేసే బలమైన పునాది**

**ఆసిఫాబాద్ అర్బీ, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** చిన్నారి చిరునవ్వులో ఒక కుటుంబం ఆనందం ఉంటుంది.. ఆ చిన్నారి భవిష్యత్తులో ఒక గ్రామం ఆశ ఉంటుంది.. ఆ ఆశను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజం మొత్తానిదే. అటువంటి ఆలోచనతోనే వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ మొహర్లే బాపూజీ, పంచాయతీ కార్యదర్శి సోనం కలిసి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లిన సర్పంచ్ చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి బాగోగులను తెలుసుకున్నారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, పౌష్టికాహారం, తాగునీరు, పరిశుభ్రత, విద్యా కార్యకలాపాలు తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే వాతావరణం కేంద్రంలో ఉండాలని సిబ్బందికి సూచించారు.

**పిల్లల నవ్వే నిజమైన అభివృద్ధికి కొలమానం**

గ్రామంలో రోడ్లు, భవనాలు, డ్రైనేజీలు ఎంత అవసరమో.. చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణ అంతకంటే ముఖ్యమని సర్పంచ్ మొహర్లే బాపూజీ పేర్కొన్నారు. ఈరోజు అంగన్వాడీ కేంద్రంలో అడుగుపెట్టే చిన్నారులే రేపటి సమాజాన్ని నడిపించే పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. చిన్నారులకు బాల్యంలో అందే మంచి పోషణ, మంచి అలవాట్లు, ప్రేమతో కూడిన ప్రాథమిక విద్య వారి జీవితానికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. అందుకే అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**తల్లిదండ్రుల నమ్మకమే అంగన్వాడీ కేంద్రానికి బలం**

తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపే ప్రతి తల్లిదండ్రి.. అక్కడ తమ బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాడనే నమ్మకంతో పంపుతారని సర్పంచ్ తెలిపారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అంగన్వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ, సంబంధిత అధికారుల సమిష్టి బాధ్యత అన్నారు.పిల్లలకు అందించే ఆహారం నాణ్యంగా ఉండేలా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేలా ఆటలు, పాటలు, కథలు, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

**అంగన్వాడీ కేంద్రం.. చిన్నారుల తొలి పాఠశాల**

అంగన్వాడీ కేంద్రం అనేది పిల్లలకు కేవలం ఆహారం అందించే ప్రదేశం కాదని.. వారి జీవితంలో తొలి విద్యా వేదిక అని సర్పంచ్ పేర్కొన్నారు. ఇక్కడ నేర్చుకునే చిన్న చిన్న విషయాలే పిల్లల వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా నిలుస్తాయని అన్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడం, ఒకరితో ఒకరు కలిసిమెలిసి ఉండటం, పరిశుభ్రత అలవాట్లు నేర్పించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

కేంద్రంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించిన సర్పంచ్, కార్యదర్శి సోనం.. ఇంకా అవసరమైన వసతులు, సమస్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు అసౌకర్యం కలిగించే అంశాలను వెంటనే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**కార్యదర్శి సోనం పరిశీలన**

పంచాయతీ కార్యదర్శి సోనం కూడా అంగన్వాడీ కేంద్రంలోని నిర్వహణ తీరును పరిశీలించారు. కేంద్రానికి సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సేవలు అర్హులైన చిన్నారులకు సక్రమంగా అందేలా సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రతతో పాటు చిన్నారులకు అనుకూలమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల కోసం చేసే ప్రతి పని.. భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడే గ్రామాభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు చేపట్టడం మాత్రమే కాదని.. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం కూడా అభివృద్ధిలో భాగమేనని సర్పంచ్ మొహర్లే బాపూజీ



అన్నారు. ఈరోజు మనం ఒక చిన్నారి కోసం తీసుకునే మంచి నిర్ణయం.. రేపు ఆ చిన్నారి జీవితాన్ని మార్చవచ్చు. అందుకే పిల్లల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు. వారి నవ్వు నిలిచేలా, వారి బాల్యం ఆనందంగా సాగేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

**గ్రామ భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలే పునాది**

సరండి గ్రామంలో చిన్నారుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్, కార్యదర్శి స్వయంగా పరిశీలించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకోవడం ద్వారా సమస్యలకు మరింత సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.చిన్నారి చేతిలోని పలకపై పడే ప్రతి అక్షరం.. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే ఒక అడుగు. ఆ చిన్నారి కళ్లలో మెరిసే ప్రతి కల.. మన గ్రామ భవిష్యత్తుకు ఒక ఆశాకిరణం. అందుకే సరండి అంగన్వాడీ కేంద్రం అభివృద్ధి కేవలం ఒక కేంద్రం అభివృద్ధి కాదు.. అక్కడికి వచ్చే ప్రతి చిన్నారి భవిష్యత్తును బలోపేతం చేసే ప్రయత్నం అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జర్నలిస్ట్ కృష్ణపల్లి సురేష్!.

# ప్రభుత్వ బడుల్లో 'విద్య ప్లస్'

**రియల్‌టైమ్ పర్యవేక్షణతో మెరుగైన బోధన**

**5 నుంచి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించడంతో పాటు పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు 'విద్య ప్లస్' పైలట్ ప్రాజెక్టును పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తెలిపారు. ఎస్ఐఆర్-2026లో భాగంగా జిల్లాకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకురాలు యోగితా రాణాకు 'విద్య ప్లస్'పై రూపొందించిన సమీక్షా నివేదికను ఆయన అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికత ఆధారిత, ప్రామాణికమైన బోధనా విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతుల్లో మార్పులు చేయడం ద్వారా మెరుగైన విద్యా ఫలితాలు సాధించవచ్చన్నారు.

**డిజిటల్ మూల్యాంకనం**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 5 నుంచి 10వ తరగతి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. డిజిటల్ పరికరాలు లేని విద్యార్థుల కోసం ప్రింటెడ్ క్యూ.ఆర్/ఆర్కో కార్డులతో మూల్యాంకనం నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ప్రశ్నలకు అనుగుణంగా ఏ, బీ, సీ, డీ సమాధాన కార్డులను ప్రదర్శిస్తే.. ఉపాధ్యాయులు వెబ్‌క్యామ్ ద్వారా వాటిని స్కాన్ చేసి ఫలితాలను తక్షణమే నమోదు చేసే విధానం అమలు చేస్తున్నట్లు వివరించారు.

**ఏఐతో బోధన**

తరగతి గదుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధనా సహాయక వ్యవస్థను వినియోగించనున్నట్లు తెలిపారు. పాఠ్యాంశాల సారాంశం, విద్యార్థుల సందేహాల నివృత్తి, సంబంధిత వీడియోలు, సిమ్యులేషన్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**రియల్‌టైమ్ డాష్‌బోర్డ్**

ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే విధమైన అధ్యయన ప్రణాళికను అమలు చేసి విద్యార్థుల మధ్య ఉన్న అభ్యసన అంతరాలను తగ్గిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. రోజువారీ బోధన, ఉపాధ్యాయుల



హాజరు, విద్యార్థుల అభ్యసన స్థాయి, విద్యా ప్రతిభ తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక రియల్‌టైమ్ డాష్‌బోర్డ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలను గుర్తించిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల అకాడమిక్ ప్రతిభను పెంపొందించడంలో 'విద్య ప్లస్' కీలకంగా నిలుస్తుందని యువరాజ్ మర్మాట్ పేర్కొన్నారు.

# స్పీకర్ పీఠం గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఖండించాలి

**తాతా మధుపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి**

**కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సెల్వట్‌కార్ పేంటు డిమాండ్**



**ఆసిఫాబాద్ , సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి జిల్లా క్రైమ్ రిపోర్టర్ . మున్నా ఖాన్.** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై శాసనమండలి సభ్యుడు తాతా మధు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల ఉపాధ్యక్షుడు సెల్వట్‌కార్ పేంటు తీవ్రంగా ఖండించారు. పవిత్రమైన శాసనసభ గౌరవాన్ని, స్పీకర్ పీఠం ప్రతిష్ఠను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.సోషల్ మీడియా వేదికగా స్పీకర్ కుటుంబ సభ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం కేవలం వ్యక్తిగత అవమానం కాదని, శాసనసభ గౌరవం, ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించడమేనని పేంటు పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ సంయమనం, బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దళిత వర్గాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. తాను 26 ఏళ్లుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని, రెండోసారి ఎమ్మెల్యేగా ఉన్నానని పేంటు తెలిపారు. 2004, 2009 అసెంబ్లీ సమావేశాలను సైతం చూశానని, గతంలో ఎన్నడూ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపు ధోరణిని చూడలేదన్నారు. శాసనమండలి సభ్యుడిగా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోరాదని, శాసనసభ స్పీకర్ పీఠం గౌరవాన్ని కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని స్పష్టం చేశారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలను శాసనసభ తీవ్రంగా పరిగణించి, రాజ్యాంగం, చట్ట నిబంధనల ప్రకారం తగిన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి ఘటనల?

# ఘనంగా ఏలేటి అశ్విన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నేరడిగొండ, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఏలేటి అశ్విన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పార్టీలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అశ్విన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అశ్విన్ రెడ్డి భవిష్యత్తులో తాను అనుకున్న ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలు భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగాలని, మరెన్నో



జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అశ్విన్ రెడ్డి అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల మెరుపు రాస్తారోకో

**సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నఅప్రజాస్వామిక, నిరంకుశ పోకడలపై,ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక 'కౌరవ సభ'గా మార్చిందని ధ్వజమెత్తుతూ, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను, శాసనమండలి సభ్యులను సభకు రాకుండా పోలీసు బలగాలతో అక్రమంగా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి, సీనియర్ నేత తన్నీరు హరీష్ పై పోలీసులు ప్రదర్శించిన దురుసు ప్రవర్తన, దాష్టీకాన్ని ఖండించారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా, మహిళల పట్ల పాటించాల్సిన నైతిక విలువలను పక్కనబెట్టి పోలీసులతో భౌతిక దాడులు చేయించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటనిబొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తుపాకీలు, లాఠీలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే తెలంగాణ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. అదేవిధంగా బీఆర్ఎస్ అగ్రనేతలు, మహిళా ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు తెగబడిన పోలీసులపై తక్షణమే శాఖాపరమైన మరియు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ వేదికగా జరిగిన ఈ దారుణ ఘటనకుప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పీఏ కళ్యాణ్ అరెస్ట్

**భద్రాచలం** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు పీఏ కళ్యాణ్ ను పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడు ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి దాదాపు రూ.7 కోట్లు వసూలు చేసి మోసం చేసినట్లు పిర్యాదులు రావడంతో కేసు నమోదయింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఆధారాలు సేకరించి కళ్యాణ్ కుమార్ను అరెస్ట్ చేసారు.

## గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థుల కదం. మహిళల భద్రతపై చైతన్యం

**రాజవొమ్మంగి :** గంజాయి నిర్మూలనకు యువతను భాగస్వాములను చేస్తూ, మహిళల భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతో రాజవొమ్మంగిలో సోమవారం విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం డీఎస్పీ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి హైస్కూల్ నుంచి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. మహిళల భద్రత, గంజాయి నిర్మూలనపై నినాదాలతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. అనంతరం అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించి మహిళా చట్టాలు, శక్తి యాప్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

## ఈవీఎంలకు పటిష్ట భద్రత.. నిరంతర నిఘా

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 7 ప్రజా జ్యోతి** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్ట భద్రతను కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం బాక్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిరంతర పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గోదాము పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా ఎల్లవేళలా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ అండ్ సెర్చ్.సి.ఐ రమణ మూర్తి



మండలంలోని జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో సోమవారం సాయంత్రం లక్సెట్టిపేట సిఐ డి రమణమూర్తి, ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు కాలనీలోని ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ లేని వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద కదలికలు తదితర అంశాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలను నడపడం చట్ట విరుద్ధమని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ కాలనీలోకి ఇతర ప్రాంతాల నుంచి కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను పోలీసులకు తెలియజేయాలని, అనుమానస్పద వ్యక్తులు లేదా సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం విక్రయం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే ఎలాంటి భయాందోళనకు గురికాకుండా వెంటనే పోలీసుల సమాచారం అందించాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రాముఖ్యతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాల నియంత్రణతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో, నేరాల దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడతాయని అన్నారు. కావున ప్రతి వీధి, ముఖ్యమైన కూడళ్లలో మరియు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఆసిఫాబాద్ , సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా క్రైమ్ రిపోర్టర్ . మున్నా ఖాన్.** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో సోమవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతిచెందిన ఘటన కలకలం రేపింది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. మంచిర్యాల నుంచి బల్లార్షా వైపు వెళ్తున్న గుర్తుతెలియని రైలులో ప్రయాణిస్తున్న సుమారు 40 నుంచి 45 ఏళ్ల వయస్సున్న వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించ లేదు. మృతుడు ఎరుపు రంగు రౌండ్‌నెక్ టీషర్టు, చాక్లెట్ రంగు నైట్ ప్యాంటు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని సిర్పూర్ టి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈ ఘటనపై రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే. సురేష్‌గౌడ్ దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 99484 81902, 87126 58596 నంబర్లకు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.

## తాతా మధుపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**బోథ్, సెప్టెంబర్ 7 ం(ప్రజా జ్యోతి)** దళిత స్పీకర్ తల్లి ని అవమానకరంగా,అసభ్య పదజాలంతో దూషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ తాతా మధుపై వెంటనే అట్రాసిటీచట్టం కింద కేసు నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బోథ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు భోజన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎస్సై పురుషోత్తంని కలిసి తాతా మధుపై ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా మేరుగు భోజన్న మాట్లాడుతూ, ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి దళిత సమాజానికి చెందిన స్పీకర్ కుటుంబ సభ్యురాలిని అవమానించేలా మాట్లాడటం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి, చట్ట ప్రకారం తక్షణమే కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని పోలీసులను కోరారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, ఆయనను పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, టి పి సి సి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి, నక్కలవాడ సర్పంచ్ నవీన్, తాజా మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు నరసింహాదాస్, బోథ్ ఉపసర్పంచ్ విజయ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొజ్జ సాయన్న, అచ్చుతానంద రెడ్డి, బారే నాగేందర్, రహీంద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

**ఎమ్మెల్సీ తాత మధును బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలి**

**ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి**

**ఆసిఫాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్ డిమాండ్**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ తాత మధు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆసిఫాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్ అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి శాసనసభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయన పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. తాత మధును వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శాసనసభ స్పీకర్‌గా నియమించిం దని సాయికుమార్ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తి పట్ల రాజకీయ విమర్శల పేరుతో అనుచితంగా మాట్లాడటం సరికాదన్నారు. స్పీకర్ పీఠానికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీ నాయకుడిపైనా ఉందని అన్నారు. తాత మధు వ్యాఖ్యలపై యావత్ దళిత సామాజిక వర్గం తీవ్రంగా బాధపడుతోందని సాయికుమార్ పేర్కొన్నారు. దళితుల పట్ల బీఆర్ఎస్‌కు నిజంగా గౌరవం ఉంటే తాత మధుపై పార్టీ అధిష్ఠానం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న వైఖరి ఏమిటో ప్రజలకు స్పష్టమవుతుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి, ఆ హామీని అమలు చేయకుండా దళిత సమాజానికి అన్యాయం చేశారని సాయికుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి శాసనసభ స్పీకర్‌గా కీలక బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిని గౌరవించకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కారానికి విరుద్ధమని అన్నారు. స్పీకర్ పీఠం కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన పదవి కాదని, అది శాసనసభ గౌరవానికి ప్రతీక అని సాయికుమార్ పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు ఉంటే విధానపరంగా విమర్శలు చేయాలని, వ్యక్తిగతంగా కించపరిచే వ్యాఖ్యలకు పాల్పడటం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు తమ మాటల విషయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. తాత మధుపై బీఆర్ఎస్ అధిష్ఠానం వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, అలాగే ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిని దళిత సామాజిక వర్గం నిశితంగా గమనిస్తోందని అన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ప్రజలు సహించబోరని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో దళిత సామాజిక వర్గం బీఆర్ఎస్ పార్టీకి తగిన రాజకీయ సమాధానం చెబుతుందని సాయికుమార్ అన్నారు. దళితుల గౌరవం, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి





**మండపాల వద్ద 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండాలి**

**నిబంధనల మేరకు డీజే, సౌండ్ సిస్టమ్ వినియోగించాలి**

**జిల్లా ఎస్పీ నితికా పంత్**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలు, సంప్రదాయాలు, సమైక్యతతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రతి గణేష్ మండపం వద్ద 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండప నిర్మాణంలో నాణ్యమైన, మన్నికైన వస్తువులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నాణ్యమైన వైర్లు, విద్యుత్ పరికరాలను ఉపయోగించాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, రాత్రి 10 గంటల తర్వాత మైక్, సౌండ్ సిస్టమ్, డీజే వినియోగించరాదని స్పష్టం చేశారు. మండపాల వద్ద టపాసులు, జూదం, లక్కీ డ్రాలు, బలవంతపు చందాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మద్యం సేవించి ఎవరూ మండపాల వద్దకు రాకుండా చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాదాల నివారణకు నీరు, ఇసుక తదితర భద్రతా ఏర్పాట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, అనుమానాస్పద సమాచారం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం అందించాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ నితికా పంత్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దిన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## సిరికొండ ఎంపీడీవో ఆఫీసులో 'ప్రజావాణి'

**ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులు**




**సిరికొండ, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ 'ప్రజావాణి' కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.?ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున గ్రామస్తులు, ప్రజలు తరలివచ్చారు. తమ తమ గ్రామాల్లో ఎదురవుతున్న వ్యక్తిగత, పౌర మరియు ఇతర సమస్యలను, ఇబ్బందులను ఈ వేదిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా దరఖాస్తులను స్వీక రించిన వివిధ శాఖల అధికారులు స్పందిస్తూ, ప్రజల సమస్యలపై సానుకూలంగా ఆలోచించి వాటికి త్వరలోనే తగిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సంతోష్, ఎమ్మార్వో ఉపేందర్‌లతో పాటు మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**దిలావర్ పూర్ సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి ) :** ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని దిలావర్ పూర్ మండల ఎంఈవో సదా నందం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దిలావర్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8 మంది ఉపాధ్యాయులు మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ఎంపికయ్యారు. జెడ్ పి హెచ్ ఎస్ గుండంపెల్లి ఎస్ ఎ మ్యాత్స్ రమణారెడ్డి, జెడ్ పి హెచ్ దిలావర్పూర్ ఎస్ఏ ఇంగ్లిష్ రామ్మోహన్,జెడ్ పి హెచ్ బన్సపల్లి ఎస్ఏ గణితం ప్రేమలత, కేజీబీవీ దిలావర్ పూర్ టీజీటీ బయో ఎస్ డి పద్మప్రియ, ఎంపియుపిఎస్ ఎస్ జి టి సిర్గాపూర్ జయశ్రీ, ఎంపియుపిఎస్ సాంగ్వి ఎస్ జి టి లావణ్య, ఎంపియుపిఎస్ కాల్వ ఎస్ జి టి లక్ష్మి ,ఎంపి పిఎస్ కంజ ర ఎస్ జి టి చందన, వీరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపీడీ వో చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా ఎంఈఓ సదానందం వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని కోరారు.

## ఏడవ వార్డులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కౌన్సిలర్ నిమ్మల రమేష్



**ఖానాపూర్ సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ శాసన సభ్యులువెద్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఏడో వార్డుకు చెందిన పలువురికి సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ నిమ్మల రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్ లోకిని జాని తదితరులు పాల్గొన్నారు అనారోగ్య పరిస్థితులతో బాధపడుతున్న బడుగు బలహీన వెంటపడిన వర్గాలకు సీఎంఆర్ కు చెక్కులు మేలుచేసాయని కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ఐటీడీఏ ఉట్నూర్ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జాదవ్ వసంత్ రావు**



**ఉట్నూర్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి )** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి జాదవ్ వసంత్ రావు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖా స్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వ రితగతిన పరిష్కరించేలాచర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సం స్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ఏ పి ఓ జాదవ్ వసంత్ రావు అ ధికారులను ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవా లని సూచించారు.ఇంద్రవెల్లి మండలం ఈశ్వర్ నగర్ గ్రా మానికి చెందిన రాథోడ్ సుధ తనకి ల్యాప్ టాప్ మం జూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కౌటాల మండలం గుడ్ల బోరి గ్రామా నికి చెందిన ఇన్నయ్య తనకు భూమి పత్రం ఇప్పించాలని కోరారు. ఉట్నూర్ మం డలం లక్కారం గ్రామానికి చెందిన జైరాం తన కు టెం ట్ హౌస్ లోన్ మంజూరు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాసిపేట్ మండలం రేగు లగూడ గ్రామానికి చెందిన నైతం దివ్య శ్రీ తనకు స్కాలర్ షిప్ మంజూరు కొరకు దరఖాస్తు అందజేశారు. ఇంద్ర వెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రా మానికి చెందిన బిక్కులాల్ తనకు ఎడ్ల జత ఇప్పించా లని కోరారు. వివిధ ప్రాంతా ల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపా ధి పథకాల లబ్ధి, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సం బంధించిన సమస్యల పరి ష్కారం తదితర అంశాలపై తమ వినతిపత్రాలను సమ ర్పించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయు తంగా ప రిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరి చాలని అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జాదవ్ వసంత్ రావ్ తెలి పారు .ఈ కార్యక్ర మంలో ఐటీడీఏకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం



**సారంగాపూర్, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి:** లయన్స్ క్లబ్ నిర్మల్ ఆధ్వర్యంలో, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్, ఆరోగ్య క్యాన్సర్ హాస్పిటల్ నిర్మల్ సహకారంతో సారంగాపూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంతంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుభవజ్ఞులైన వైద్యుల బృందం శిబిరంలో పాల్గొని ప్రజలకు వివిధ రకాల వైద్య, స్కానింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించారు. శిబిరానికి స్థానిక, మండల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న లయన్స్ క్లబ్ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కునేరు భూమన్న, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, ఉప సర్పంచ్ ఐయిరా కృష్ణారెడ్డి, అడెల్లి గ్రామ సర్పంచ్ సాయన్న,జాం సర్పంచ్ కరిపే రవళి విలాస్,ముత్యం రెడ్డి, మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు దశరథ్ రాజేశ్వర్, రాజ్ మహమ్మద్, తెలంగాణ ఉద్యమకారుడు సామల వీరయ్య,సామజిక కార్యకర్త నక్క రాజన్న, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు నారాయణ రెడ్డి ,అడెల్లి పోచమ్మ దేవస్థాన మాజీ చైర్మన్ మాధవరావు,ఓలత్రి నారాయణరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులువెద్మ బొజ్జుపటేల్ పిలుపు**



**ఖానాపూర్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి )**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం వర్షాకాలం సమావేశాల ప్రారంభ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పాటు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గంతో పాటు మండల అధ్యక్ష, కార్యదర్శులకు ఖానాపూర్ శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. నిరసన ధర్నా కార్యక్రమా ల్లో భాగంగా కేసీఆర్,ఎంఎల్సీ తాత మధు దిష్టి బొమ్మల దహనం చేసి, నిరసన కార్యక్రమాలు చేస్తూ కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ,ఎంఎల్సీ తాత మధును బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఖండించాలని అన్నారు ఇందుకోసం పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని బొజ్జు పటేల్ అన్నారు

# గణేష్ ఉత్సవాల బందోబస్తుపై తెలంగాణ డీజీపీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**ఆరు రకాల బందోబస్తుపై పోలీస్ అధికారులతో సమీక్ష**

**ఖానాపూర్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి )** త్వరలో జిల్లాలో జరగనున్న గణేష్ ఉత్సవాలు, నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు -- 6 దశల కార్యాచరణపై అధికారులకు అవగాహన సమీక్ష సమావేశాలు సోమవారం ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలో గణేష్ ఉత్సవాలు--2026 సందర్భంగా శాంతిభద్రతలు, బందోబస్తు ఏర్పాట్లు నిమజ్జన కార్యక్రమాల నిర్వహణపై రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్, ఎస్‌ఐ స్థాయి నుంచి పైస్థాయి పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల బందోబస్తు, విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు, నిమజ్జన రూట్లు, సున్నిత ప్రాంతాల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ మ్యాపింగ్, ముందస్తు సమాచార సేకరణ తదితర అంశాలపై అధికారులకు సమగ్ర మార్గదర్శకాలు అందించారు. గణేష్ ఉత్సవాల బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆరు దశల్లో ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందు సన్నాహక దశ: విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందు అవసరమైన అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడం. పూజ సమయాల నియమ నిబంధనలు జాబితా విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందు భద్రతాపరమైన అన్ని అంశాలను పరిశీలించి చెక్‌లిస్ట్ ప్రకారం చర్యలు పూర్తి చేయలన్నారు నిమజ్జనాల ప్రణాళిక: నిమజ్జన రూట్లు, నిమజ్జన ప్రాంతాలు, ట్రాఫిక్ మళ్లింపులు, బందోబస్తు ప్రజల భద్రతపై ముందస్తు ప్రణాళిక రూపొందించు కొవాలని 3వ రోజు నుంచి 10వ రోజు వరకు నిమజ్జనాలు: వివిధ తేదీల్లో జరిగే నిమజ్జన కార్యక్రమాలకు అనుగుణంగా దశలవారీగా బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం ఆయా ప్రాంతాల్లోని పోలీసులు పగడ్బందీగా వ్యవహరించాలని అన్నారుతుది నిమజ్జనం -- సెప్టెంబర్ 25:నిమజ్జనం సందర్భంగా



అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ భద్రతా చర్యలు చేపట్టడం. నిమజ్జనం అనంతర దశ: నిమజ్జన కార్యక్రమాలు పూర్తైన తర్వాత కూడా శాంతిభద్రతలు, ట్రాఫిక్ పరిస్థితులు ఇతర పరపర్యవేక్షించడం గణేష్ ఉత్సవాలు, ఊరేగింపులు నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డీజీపీ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, మాట్లాడుతూ, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు అందించిన మార్గదర్శకాల మేరకు నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలు--2026ను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 6 దశల కార్యాచరణ ప్రకారం నిమజ్జన కార్యక్రమాలకు ముందస్తు ప్రణాళిక రూపొందించి, ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,డీఎస్పీ శ్రీనివాస్ సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## స్పీకర్‌కు ఎమ్మెల్సీ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్సీ తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల రంగు టీ షర్ట్స్, వాటిపై అసభ్యకరంగా రాసి ఉండటం వల్లలో పోలీసులు వారిని అసెంబ్లీలోకి వెళ్లకుండా గేటు వద్ద అటకాయించారని, ఈ క్రమంలో పోలీసులను, స్పీకర్ ను ఎమ్మెల్సీ మధు ధూషణలకు దిగారని, అతడి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వెంటనే స్పీకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, , మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు జెట్టి రమేష్, బైరా సంతోష్, గుర్రాల బాల్ నరసింహారెడ్డి, గాజ శ్రీనివాస్, తిరుపతి, గండికోట సురేష్, జెల్ల ప్రభాకర్,, మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,ఉప సర్పంచ్ మచ్చ కుమార్ , వార్డు సభ్యులు ఎలిగే సతీష్, బొనగం రమేష్, కుంట శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, బోనగిరి శ్రీనివాస్, శ్రీహరి, కుసుంబ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. జాతీయ రహదారిపై రాస్తారోకో

**ములుగు :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించాలని, ఏజెన్సీ డీఎస్సీ ద్వారా ఏజెన్సీ సర్టిఫికెట్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో కి అందజేశారు.1976 నుండి 50 ఏళ్లుగా రాజ్యాంగ సవరణ లేకుండా ఎస్టీ జాబితాలోకి వచ్చి లంబాడీలు రిజర్వేషన్లు పొందుతున్నారని, వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఇందుకోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలను సిద్దిపేట, సిరిసిల్ల, మహబూబ్ నగర్ తదితర జిల్లాలకు తరలిస్తున్నారని, స్థానిక ఏజెన్సీ మండలాలకు చుక్క నీరు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఐటీడీఏ ద్వారానే పరిపాలన కొనసాగించాలని, లేనియెడల లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గిరిజనులు, తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై దుర్భాషలు ప్రజాస్వామ్యంపై దాడి:

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు**

**కరీంనగర్** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తీవ్రంగా ఖండించారు. దళితుడైన స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని అన్నారు. స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించడం అవమానకరమని పేర్కొన్న ఆయన, తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జన్మదినం సందర్భంగా కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**సోనాల, సెప్టెంబర్ 07 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సింధేకర్ చందు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదం లో గాయపడి అనారోగ్యం చెందాడు. కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరిన వెంటనే తన పుట్టినరోజు సందర్భంగా ఏలేటి అశ్విన్ రెడ్డి, ఆ కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని గుడాల అనీష్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరోత్తమ్ రెడ్డి ,గుడాల శేఖర్,డీసీసీ కార్యదర్శి హరిసింగ్,ఓబీసీ నియోజకవర్గ అధ్యక్షులు జంగాల భోజన్న,బాశెట్టి సుదర్శన్, కాకాజీ,చందర్ సింగ్, పెద్దకుర్మే శంకర్,మహేష్, రాజారాం రవికాంత్,రాజేశ్వర్,తదితరులు ఉన్నారు.

## జిల్లా సెక్రెటరీ గా లక్కల రజనీకాంత్



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నిర్మల్ జిల్లా సెక్రెటరీ గాలక్కల రజనీ కాంత్‌ను సోమవారం రోజున ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాటకార సాయన్న, ముదిరాజ్ రాష్ట్ర కమిటీ రామగిరి, రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్రబో యిన వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న కదిలి పాపేశ్వర ఆలయం



**దిలావర్ పూర్ , సెప్టెంబర్ 07 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని ప్రసిద్ధ కదిలి పాప హరేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. అందులో శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో నిర్మల్ జిల్లా తో పాటు వేరే జిల్లాల నుండి కూడా అధిక భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కదిలి పాపహరేశ్వరాలయం విశేషాలుదైవం ఈ ఆలయంలో కొలువైన శివుడిని పాపహరేశ్వర స్వామి లేదా పాపన్న అని పిలుస్తారు. భక్తులు తెలియజేశారు భక్తుల నోటి నుండి శివనామస్మరణతో ఆలయం మార్మోగుతుంది. అనంతరం భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎక్కడ సిబ్బంది తెలిపారు.